


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## కన్విక్షన్ శాతం పెంచండి

- పోలీస్ విభాగాలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- వివరాలు 4 లో..



# అర్జీల పరిష్కారంలో బ్రాండ్ తెచ్చుకోవాలి

- ఇకపై ప్రజా ప్రతినిధులు... అధికారులు ఉమ్మడిగా పీజీఆర్ఎస్
- ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డే
- సత్వర ఫైళ్ల క్లియరెన్స్‌తో సత్వర సేవలు
- ప్రజల సమయాన్ని వృథా చేయొద్దు
- టెక్నాలజీని వినియోగించండి... మానవీయ కోణంతో వ్యవహరించండి
- 7వ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

*అమరావతి (చైతన్య రథం): అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారంలో ఎలాంటి అలక్ష్యం చూపొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కొందరు కలెక్టర్లు అర్జీలు తీసుకుని కారులోనే పడేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని.. అలా జరగ్గకూడదని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్స్.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, డేటా లేక్, అవేర్, వాట్సాప్ గవర్నెన్స్‌వంటి అంశాలపై చర్చించారు.*

2

# ఆవాసాలపై ఫోకస్ పెట్టండి

3



- మానవీయ కోణంతో వ్యవహరించండి
- ఇళ్లు కట్టాలి... ఇళ్ల స్థలాలు ఇవ్వాలి... క్రమబద్ధీకరించాలి
- ప్రజలకు విద్య, వైద్యం, విద్యుత్ భారాలు తగ్గాలి
- జాతీయ, అంతర్జాతీయ విద్యకు పావలా వడ్డీ రుణాలు
- ఎస్సీలకు కలిగే ప్రయోజనాలన్నీ బుడగజంగాలకు కల్పించండి
- రూరల్ ఆటోనగర్‌ల ఏర్పాటుపై దృష్టి సారించండి
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ రావాలి
- పేదల సంక్షేమం కోసమే సమీక్షలు... సమావేశాలు
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

*సంతృప్తస్థాయిలో అందరికీ ఇళ్లు ఇవ్వాలని... అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేయడంతోపాటు... 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండో రోజున సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై సమీక్షించారు.*



## ముగిసిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్

- 2 రోజుల్లో 22 గంటలపాటు సాగిన సదస్సు
- కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం
- ముగింపు ఉపన్యాసంలో సీఎం కీలక ప్రకటన
- ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించిన చంద్రబాబు.

4

# ఇదీ ఇరిగేషన్ క్యాలెండర్

- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన సీఎం చంద్రబాబు.
- ఏ ప్రభుత్వమూ ప్రకటించని విధంగా ఇరిగేషన్ క్యాలెండర్
- ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటేలా సీఎం చంద్రబాబు ప్రకటన
- సీఎం ప్రకటించిన సాగు నీటి ప్రాజెక్టుల వివరాలివే..

4

## ఖరీఫ్ రైతుకు అండగా ప్రభుత్వం





- సమృద్ధిగా విత్తనాలు, ఎరువుల పంపిణీ
- మే 15నుంచే దశలవారీగా సాగునీటి విడుదల
- రైతులకు ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

5

బాబు సూపర్ 6

## సూపర్ సిక్స్‌పై సీఎం సమీక్ష

- *సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లకు దిశానిర్దేశం*
- *పథకాల అమలు, లబ్ధిదారుల ఇంటిగ్రేషన్‌పై చర్చ*
- *కేంద్ర ప్రాయోజిత పథకాలపై దృష్టిపెట్టాలని సూచన*

3

## చుక్కల భూములపై రైతులకు హక్కులు

- త్వరలోనే సీఎం సానుకూల నిర్ణయం
- ఒకే ప్లాట్‌ఫాంపైకి రెవెన్యూ, రిజిస్ట్రేషన్
- కలెక్టర్ల సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్

6



# అర్జీల పరిష్కారంలో బ్రాండ్ తెచ్చుకోవాలి




- ఇకపై ప్రజా ప్రతినిధులు... అధికారులు ఉమ్మడిగా పీజీఆర్ఎస్
- ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డే
- సత్వర ఫైళ్ల క్లియరెన్స్‌తో సత్వర సేవలు
- ప్రజల సమయాన్ని వృధా చేయొద్దు
- టెక్నాలజీని వినియోగించండి... మానవీయ కోణంతో వ్యవహరించండి
- 7వ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారంలో ఎలాంటి అలక్ష్యం చూపొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కొందరు కలెక్టర్లు అర్జీలు తీసుకుని కారులోనే పడేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని.. అలా జరగ్గకూడదని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్స్.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, డేటా లేక్, అవేర్, వాట్సాప్ గవర్నెన్స్‌వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ఈ-ఫైళ్ల క్లియరెన్స్ రోజుల వ్యవధినుంచి గంటల వ్యవధిలోకి రావడం మంచి పరిణామం. ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలకు అభినందనలు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో ఫైళ్లను డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌ను అభినందిస్తున్నా. ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన పలువురు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు వేగం పెంచాలి. గత మూడు నెలలతో పోల్చుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సమయం 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గింది. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫైళ్ల క్లియరెన్స్ అతి ముఖ్యమైన అంశం. సీఎస్, సెక్రటరీలు, హెచ్వోడీలు మొదలుకుని.. మండలస్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి. మ్యాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యం. మానవీయ కోణంలో ఆలోచించి పరిపాలన చేపట్టాల్సిన అవసరం ఉంది. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధపెట్టాలి. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నాం. జిల్లాల్లో ఈ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించండి. జిల్లాస్థాయిలో, హెచ్ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలి. ప్రజలకు సేవలందించే విషయంలో వినూత్న ఆలోచనలతోపాటు... మరింత మెరుగైన పాలనకూ కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

## పీజీఆర్ఎస్ కోసం ప్రజా దర్బార్లు

"పీజీఆర్ఎస్ కోసం ప్రజాదర్బార్ లాంటి ఓ వేదికను ఏర్పాటు చేయబోతున్నాం. ఫిర్యాదులు స్వీకరించే సమయంలోనే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పరిష్కరించే ప్రయత్నం చేద్దాం. సింగపూర్ లో ఇదే రకంగా ఫిర్యాదుల పరిష్కారం జరుగుతోంది. మండల స్థాయిలోనూ పీజీఆర్ఎస్ విధానంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రతి సోమవారం కలెక్టరేట్లో గ్రీవియన్స్ స్వీకరిస్తున్నట్టే... ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో గ్రీవియన్స్ స్వీకరించాలి. ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డేగా నిర్ణయిచాం. సమస్యలు పరిష్కారమైతే బ్రాండ్ రావటంతో పాటు ప్రజల్లో విశ్వాసం పెరగటం ముఖ్యం. కాగితాలు తీసుకుని కార్లో వదిలిపెట్టొద్దు... పిటిషన్లకు పరిష్కారం చూపాలి. ప్రతీ నెలా ఒక నియోజకవర్గాన్ని నాలుగు సార్లు సందర్శించాలి. సమస్యల పరిష్కారానికి గుడ్ విల్ మిషన్ గా కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి. అన్ని వీడియో కాన్ఫరెన్సులను కూడా ఒకరోజుకు పరిమితం చేద్దాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఆన్‌లైన్ సేవలతో అవినీతికి చెక్

"ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలి. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించండి. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్ లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే... పాలన సులభతరం అవుతుంది. వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చాం... 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సప్ లో అందుబాటులో ఉన్నాయి. డిసెంబరు నాటికి అన్ని సేవల్ని వాట్సప్ లో అందించేలా చూడాలి. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సప్ వినియోగాన్ని వివరించాలి. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయి. ఆన్ లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుంది. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలి. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలి. తుపాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజిలు పంపించాలి. తుపాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలి. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి పెట్టాలి. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలి. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలి" అని సీఎం ఆదేశాలిచ్చారు. ఇక అవేర్, డేటా లేక్ అంశాలపై జరిగిన సమీక్షలో భాగంగా సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. పరిపాలనలో భాగంగా వేర్వేరు వెబ్‌సైట్లు, డ్యాష్ బోర్డులు కాకుండా ఒకే ప్లాట్ ఫాంపై ఉండేలా చూడాలని ఐటీ శాఖకు సీఎం సూచించారు. అన్ని శాఖలకు సంబంధించిన కేపీఐలతో ఓ డ్యాష్ బోర్డు తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రోజువారీ లక్ష్యాలను ఈ డ్యాష్ బోర్డు నుంచి గుర్తించి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు. 90 రోజుల్లో ఈ డ్యాష్ బోర్డును అందుబాటులోకి తెస్తామని ఐటీ మంత్రి వెల్లడించారు. సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.



# ఆవాసాలపై ఫోకస్ పెట్టండి

- ఇళ్లు కట్టాలి... ఇళ్ల స్థలాలు ఇవ్వాలి... క్రమబద్ధీకరించాలి
- ప్రజలకు విద్య, వైద్యం, విద్యుత్ భారాలు తగ్గాలి
- జాతీయ, అంతర్జాతీయ విద్యకు పావలా వడ్డీ రుణాలు
- ఎస్సీలకు కలిగే ప్రయోజనాలన్నీ బుడగజంగాలకు కల్పించండి
- రూరల్ ఆటోనగర్‌ల ఏర్పాటుపై దృష్టి సారించండి
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ రావాలి
- పేదల సంక్షేమం కోసమే సమీక్షలు... సమావేశాలు
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సంతృప్తస్థాయిలో అందరికీ ఇళ్లు ఇవ్వాలని... అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేయడంతోపాటు... 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండో రోజున సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంది. లబ్ధిదారులు అంగీకరిస్తే... ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కెబినెట్ కు పంపాలి... మేం ఆమోదిస్తాం. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే... విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుంది. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలి. వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా 22ఏ పెండింగ్ ఉండకూడదు. భూవివాదాల్లో అతిపెద్ద లిటిగెంట్ రెవెన్యూ విభాగమే. 4 లక్షలకు పైగా భూవివాదాల కేసులు పెండింగులో ఉన్నాయి. ఖాళీగా ఉన్న డీఆర్వోలు, ఆర్డీవోల స్థానాలకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తాం. జిల్లా కార్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడదాం. రీసర్వే ప్రక్రియను 2027 మార్చిలోగా పూర్తి చేయాలి... పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారీ కావాలి" అని సీఎం ఆదేశించారు.

## కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు

"బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉంది. దీనిపై కేంద్రంతో మాట్లాడతాం. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్నీ బుడగజంగాలకు వర్తింప చేయాలి. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనంపై అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతాం. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. హాస్టళ్లకు మరమ్మత్తులు చేపట్టాం. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామిక వాడ సిద్ధం అవుతుంది. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి... జీవనోపాధి హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలి. జలధార, పశు గ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలి. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు కృషి చేయాలి. విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చుల నుంచి ప్రజలకు ఊరట కలిగించేలా అధికారులు చొరవ చూపాలి. ప్రభుత్వ పథకాలు.. ప్రభుత్వ చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు లబ్ది కలుగుతుందనే అవగాహన పెంచాలి. కలెక్టర్ల సమావేశాలు... సమీక్షలు... గంటల తరబడి మీటింగులు అన్నీ ప్రజల కోసమేననే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. పేద, మధ్య తరగతి, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి విషయాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐటీ లాంటి ప్రఖ్యాత సంస్థల్లో బడుగులకు, పేదలకు సీట్లు దక్కించుకునేలా పని చేయాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు అందరికీ సమన్యాయం జరగాలి. అన్ని వర్గాల యువతకూ నైపుణ్యాభివృద్ధి జరగాలి. 11 లక్షల మందికి పైగా కుటుంబాలను పీ4 కింద అడాప్ట్ చేసుకున్నాం. విద్యతో పాటు ఆర్థిక చేయూత, ఉపాధి ఉద్యోగం లాంటి అంశాలతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. 10-20 ఫార్ములాతో పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాష్ట్రానికి సౌర విద్యుత్ ఓ గేమ్ చేంజర్, ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు రాయితీపై సోలార్ రూఫ్ టాప్ ఇస్తున్నాం. ప్రజలకు విద్య కోసం పెడుతున్న ఖర్చు తగ్గించాలి. విద్యా శాఖ ఇటీవల కాలంలో చక్కగా పని చేస్తోంది... ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరిగాయి. ప్రజలు వైద్యంపై పెట్టే ఖర్చును కూడా గణనీయంగా తగ్గించాలి. మెరుగైన వైద్యం అందించాలి. విద్యుత్ ఛార్జీలు తగ్గేలా చేస్తే పేదవారికి మెరుగ్గా ప్రయోజనాలు అందుతాయి. సంక్షేమం, సాధికారిత అనేది నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. జల్ జీవన్ మిషన్ ద్వారా సురక్షితమైన తాగునీరు, వ్యర్థాల నిర్వహణ, గ్యాస్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లుతో క్లీన్ విలేజ్ గా తీర్చిదిద్దాలి. ప్రజల జీవనప్రమాణాలు పెంచేలా చర్యలు చేపడుతున్నాం. కుటుంబ అవసరాలు, సామాజిక అవసరాలు తీరితే సుస్థిరాభివృద్ధి దిశగా ముందుకు వెళ్దాం" అని సీఎం వివరించారు.

## ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

"నిర్దుష్టమైన తేదీల్లో దీపం-2.0 కింద ఇచ్చే సబ్సీడీ డబ్బులు లబ్ధిదారులకు ఇచ్చేలా చూడాలి. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు మేర ఖర్చు అయ్యింది. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారు. స్త్రీశక్తి కింద ఇప్పటి వరకు 60.6 కోట్ల ప్రయాణాలు చేశారు. ఏడాదికి రూ. 1940 కోట్లను స్త్రీ శక్తికి ఖర్చుపెడుతున్నాం. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మందికి రూ.10 వేల కోట్ల ఇస్తున్నాం. మే 19వ తేదీన మత్స్యకారుల సేవలో కార్యక్రమం రూ.286 కోట్ల మేర లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నాం. హాస్టళ్ల ల్లో ఏదీ వృధా కాకుండా చూడాలి. నెట్ జీరో విధానాన్ని హాస్టళ్లకు వర్తింప చేయాలి. హాస్టళ్ల కిచెన్ల నుంచి వ్యర్థాలను సర్కులర్ ఎకానమీకి అనుసంధానం చేయాలి.. నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లు ఏర్పాటు చేయాలి. కిచెన్, ఫ్రూట్ గార్డెన్లు వచ్చేలా చూడాలి. గిరిజన, ఎస్సీ సంక్షేమశాఖలో చదువుతున్న విద్యార్థులు ఐఐటీ ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇవ్వాలి. పావలా వడ్డీకే జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో చదువుకునేలా విద్యారుణం ఇప్పించేలా కార్యాచరణ చేపట్టాలి. విదేశాల్లో ఉద్యోగాలు దక్కించు కునేలా ఎస్సీ, ఎస్టీ యువతకు జర్మన్ భాష నేర్పిస్తు న్నాం. గిరిజన ప్రాంతాల్లో కాఫీ, పసుపు, కుంకుమ పువ్వు సాగును చేపడుతున్నాం... వ్యాల్యూ అడిషన్ వచ్చేలా ప్రాసెసింగ్ ప్రక్రియ చేపట్టాలి. నేచురల్ ఫార్మింగ్, ట్రేసబిలిటీ,సర్టిఫికేషన్ లాంటి ప్రక్రియలు కూడా చేపట్టాలి. అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా మారేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకో వాలి. వీటికి పర్యాటక ప్రాజెక్టులను లింక్ చేయాలి" అని స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్‌పై సీఎం సమీక్ష

- సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్లకు దిశానిర్దేశం
- పథకాల అమలు, లబ్దిదారుల ఇంటిగ్రేషన్‌పై చర్చ
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై దృష్టిపెట్టాలని సూచన

అమరావతి (చైతన్య రథం): జిల్లా కలెక్టర్ల సదస్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథకాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. పథకాల అమలు, లబ్దిదారుల ఇంటిగ్రేషన్‌పై ఆయన దిశానిర్దేశం చేశారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, తల్లికి వందనం తదితర పథకాలపై సూచనలు చేశారు. దీపం 2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. ఈ పథకం కింద 1.08 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. స్త్రీశక్తి కింద ఇప్పటి వరకు 60.6 కోట్ల ప్రయాణాలు చేశారని తెలిపారు. ఏడాదికి రూ.1,940 కోట్లు ఆ పథకానికి ఖర్చు పెడుతున్నామని చంద్రబాబు వివరించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షలమందికి రూ.10వేల కోట్లు ఇస్తున్నామని తెలిపారు. మే 19న 'మత్స్యకారుల సేవలో' కింద రూ.286 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఐఐటీ ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణనివ్వాలని.. నైపుణ్యాల ద్వారా వారికి అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎం నిర్దేశించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాభ్యాసానికి పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లను 'నెట్ జీరో హెల్దీ క్యాంపస్లు'గా మార్చి వ్యర్థాల నిర్వహణ ద్వారా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అరకు కాఫీ, పసుపువంటి గిరిజన ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ జతచేసి అంతర్జాతీయ బ్రాండ్లుగా మార్చాలని, వీటిని పర్యాటక రంగంతో అనుసంధానించాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు భూముల్లో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆస్తుల వినియోగంతో పాటు ఆదాయ ఉత్పాదకతను పెంచాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## కేంద్ర ప్రాయోజిత పథకాలపై దృష్టిపెట్టండి

ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర పథకాల నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. "కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల వినియోగంలో రాజీ పడొద్దు. మొదటి త్రైమాసికం నుంచే పూర్తిస్థాయిలో కేంద్రం నిధుల్ని వినియోగించుకోవాలి. సగటున 8 వేల కోట్ల రూపాయల్ని ప్రతీ త్రైమాసికానికీ ప్రభుత్వ శాఖలు ఖర్చు చేయాలి. వీలున్నంతమేర కేంద్రం నుంచి అదనపు నిధులు సాధించేలా ప్రతీ శాఖ చర్యలు చేపట్టాలి. వైద్యారోగ్యశాఖలో కేంద్రం నుంచి రావాల్సిన పూర్తి నిధులు రాబట్టాలి. పీపీపీ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం నీతి ఆయోగ్ నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. పీఎం ఈ-బస్ కింద ఈవీలను ప్రవేశపెట్టేలా కార్యాచరణ చేపట్టాలి. ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలి. బస్ స్టేషన్ల ఆధునీకరణ కార్యక్రమం చేపట్టాలి. అమరావతి, విశాఖపట్నం, తిరుపతిలలో ఎలక్ట్రికల్ వెహికల్స్ బస్సులు నడపాలి. విజయవాడ-గుంటూరు-అమరావతి, విశాఖ- అనకాపల్లి-విజయనగరం, తిరుపతి పరిధిలోని ప్రాంతాలను కలుపుతూ ఈవీ బస్సులు తిప్పేలా చర్యలు చేపట్టాలి. అర్బన్ ఛాలెంజ్ మోడ్‌లో వెళ్లాల్సిన ప్రాజెక్టులపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. నిధులు మురిగిపోకుండా ముందుగానే శాఖలన్నీ జాగ్రత్త పడాలి" అని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

చైతన్యరథం



# ముగిసిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్

- 2 రోజుల్లో 22 గంటలపాటు సాగిన సదస్సు
- కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం
- ముగింపు ఉపన్యాసంలో సీఎం కీలక ప్రకటన
- ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించిన చంద్రబాబు.

అమరావతి (చైతన్య రథం): "నేను కాదు... మనం అనే ముందుకు వెళ్దాం. టీంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయి. సిటిజెన్ సెంట్రిక్‌గా సేవలు అందించాలి" అని రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల్లో 22 గంటలపాటు నిరాఘాటంగా సదస్సు సాగింది. శుక్రవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రతీ సోమవారం ప్రజాదర్బార్ పేరిట ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నాం. ఇకనుంచి ప్రతీ శుక్రవారం ఓ నియోజకవర్గానికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజాదర్బార్ నిర్వహించండి. పాలనలో అత్యుత్తమ విధానాలను తీసుకువచ్చేందుకు మంత్రుల బృందాన్ని సింగపూర్ పంపించి అధ్యయనం చేయించాం. ప్రతీ కుటుంబానికి సంక్షేమం, కనీస అవసరాలు అందించేలా చర్యలు చేపట్టాం. రహదారులు, వీధిలైట్లు, మురుగునీటి పారుదలవంటి వాటిని చక్కదిద్దే అంశంపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు పెంచేలా పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలవల్ల పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రతీ నెలా లక్ష కోట్ల పెట్టుబడులు సాధించడమే కాదు, 24 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. శాంతిభద్రతలు అదుపులో ఉంటే పెట్టుబడులు వస్తాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారివల్ల సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఏపీకి ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. అందుకే పెట్టుబడులు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అనుమతులు ఇస్తున్నాం. ప్రాజెక్టులు వేగంగా గ్రౌండింగ్ చేయించే బాధ్యతను జిల్లా కలెక్టర్, ఎస్పీలు తీసుకోవాలి. మొన్నటి వరకూ ఏపీకి డేటా సెంటర్ వస్తుందని ఊహించలేదు. గ్రీన్ ఎనర్జీ గురించి మాట్లాడుకోలేదు. ఇప్పుడు గూగుల్, రిలయన్స్ లాంటి డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసుకునే దిశగా ముందుకు వెళ్తున్నాం. జాతీయ రహదారి ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు కూడా పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి. ఇచ్ఛాపురం నుంచి చెన్నై వరకూ 4 లేన్ రైల్వే ట్రాక్ నిర్మితం అవుతోంది. ఏపీలో 1.03 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. వీటి కారణంగా ఏపీ లాజిస్టిక్స్ రంగంలో కీలకంగా మారుతుంది. రూ.10 వేల కోట్లతో పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేస్తున్నాం. శాంతి భద్రతల సమస్య లేకపోతేనే పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయి. పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు, విశాఖలోని పరిశ్రమలకూ నీరు ఇస్తాం. ఈ ఏడాది వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేయబోతున్నాం. నేరడి బ్యారేజ్ కూడా ఈ ఏడాది పనులు ప్రారంభించాలని భావిస్తున్నాం. ఉత్తరాంధ్రలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ వచ్చే రెండేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాయలసీమలోనూ హంద్రీనీవా ద్వారా చిట్టచివరికి ప్రాంతానికి నీరు తీసుకెళ్తాం. 25 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నాం. గుంటూరు ఛానల్, తుంగభద్ర, కాటన్ బ్యారేజ్ గేట్ల రిపేర్లతోపాటు వివిధ ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తాం. పరిశ్రమలు పెట్టడానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా ముందుకు వస్తే ప్రయోజనాలు కల్పిస్తాం. కలెక్టర్లు, ఎస్పీలను టాస్క్‌ఫోర్సుగా నియమంచి బెస్ట్ ప్రాక్టీసెస్‌ను స్కేలింగ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. జిల్లాల కలెక్టర్లు ఇతర ప్రాంతాల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ మెంటార్‌గా వ్యవహరించి అభివృద్ధి చేసేలా నిర్ణయం తీసుకున్నాం" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముగింపు ఉపన్యాసంలో -సీఎం చంద్రబాబు ఇరిగేషన్ ప్రాజెక్టుల క్యాలెండర్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో 25 సాగునీటి ప్రాజెక్టుల పని ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటికి పూర్తి చేయనున్నారో వివరాలు తెలిపే విధంగా క్యాలెండర్‌ను ముందే ప్రకటించడం విశేషం.

# కన్విక్షన్ శాతం పెంచండి

- పోలీస్ విభాగాలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష




అమరావతి (చైతన్య రథం): పోలీస్ కన్విక్షన్స్ 70శాతానికి చేరాలని సీఎం చంద్రబాబు నాయుడు పోలీస్ బలగాలకు లక్ష్యం నిర్దేశించారు. 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండోరోజు కార్యక్రమం చివరిలో రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించిన సీఎం చంద్రబాబు.. క్రైంరేట్‌ను కట్టడి చేసేందుకు పోలీస్ బలగాలకు దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా.. నేరాల కట్టడి, రోడ్ ప్రమాదాలు, సైబర్ నేరాలువంటి అంశాలపై చర్చసాగింది. గతేడాదితో పోల్చుకుంటే క్రైమ్ రేట్ తగ్గిందని సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రజెంట్ చేశారు. మహిళలపై నేరాలు 7శాతం, చోరీలు 8శాతం, ఆర్థిక నేరాలు 0.3శాతం, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 30శాతం తగ్గినట్టు ప్రజెంటేషన్‌లో డీజీపీ వెల్లడించారు. సైబర్ నేరాల్లో మొత్తం రూ.652 కోట్లను బాధితులు కోల్పోయారని.. వీటిల్లో రూ.116 కోట్లు ఫ్రీజ్ చేయగలిగామని పేర్కొన్నారు. అయితే -ఆర్థిక నేరాల కట్టడి విషయంలో పోలీసులు యాక్టివ్‌గా పని చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలను కట్టడి చేసేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరింతగా ఫోకస్‌తో పనిచేయాలన్న సూచించారు. కన్విక్షన్ రేట్ 2025లో 44 శాతంగా ఉంటే... 2026లో 49.8 శాతానికి పెరిగిందని డీజీపీ వివరించటంతో.. దీన్ని 70 శాతానికి తీసుకువెళ్లాలనే లక్ష్యాన్ని సిఎం చంద్రబాబు నిర్దేశించారు. ఇన్విజిబుల్ పోలీస్... విజిబుల్ పోలీసింగ్ అనేది చేసి చూపించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పోలీసుల చర్యలు చూసి నేరం చేయాలంటే భయపడే పరిస్థితి రావాలన్నారు. శాంతి భద్రతలపై ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేస్తూ.. "టెక్నాలజీని వినియోగించి ఆధారాలు సేకరించటం, దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలి. సైబర్ నేరాలను నియంత్రించేలా సైబర్ ఫోర్సుతో సైబర్ వార్‌రూమ్ ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ వద్ద ఇతర శాఖలతో కలిసి సమన్వయంతో పనిచేసి ఫలితాలు చూపించాలి. చోరీ కేసుల్లో ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకునేలా చర్యలుండాలి" అని ఆదేశించారు. 50 వేల కేజీల రెడ్ శాండల్ పట్టుకున్నామని..... 302 కేసుల నమోదు చేసినట్టు డీజీపీ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో 91 శాతం కన్విక్షన్ నమోదైనట్లు వెల్లడించారు. డ్రోన్ల ద్వారా గడచిన ఏడాదిలో లక్ష ఫ్లైయింగ్ అవర్స్ ద్వారా సర్విలెన్స్ పెట్టామని, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లలోనూ డ్రోన్ల వినియోగం పెంచామని డీజీపీ వెల్లడించారు. కుల వివాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై తాము పాటించిన విధానాలను పలువురు జిల్లా ఎస్పీలు సమావేశంలో వివరించారు.

# ఇదీ ఇరిగేషన్ క్యాలెండర్

- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన సీఎం చంద్రబాబు.
- ఏ ప్రభుత్వమూ ప్రకటించని విధంగా ఇరిగేషన్ క్యాలెండర్
- ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటేలా సీఎం చంద్రబాబు ప్రకటన
- సీఎం ప్రకటించిన సాగు నీటి ప్రాజెక్టుల వివరాలివే..

అమరావతి (చైతన్య రథం): ఇప్పటివరకూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసాన్ని సీఎం చంద్రబాబు నాయుడు చేశారు. 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సాక్షిగా -రాష్ట్రంలో 25 సాగునీటి ప్రాజెక్టుల క్యాలెండర్‌ను ప్రకటించారు. ఏ సాగునీటి ప్రాజెక్టు పని ఎప్పుడు ప్రారంభమైంది, ఎప్పటికి పూర్తి చేయనున్నారో వివరాలు తెలిపే విధంగా క్యాలెండర్‌ను ముందే ప్రకటించడం -ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవడమే. సీఎం చంద్రబాబు ప్రకటించిన సాగునీటి ప్రాజెక్టులలో..


1. కాటన్ బ్యారేజ్ గేట్స్(ఫౌండేషన్)-జూన్ 2026
2. పోలవరం ఎడమ ప్రధానకాలువ-జూలై 2026
3. గుంటూరు ఛానల్ ఆధునీకరణ (ఫౌండేషన్) -జూలై 2026
4. వెలిగొండ ఫేజ్ 1 -ఆగస్టు 2026
5. తుంగభద్ర కొత్త గేట్లు -జూన్ /జూలై 2026
6. హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) -ఆగస్టు 2026
7. గాలేరు నగరి (ఫౌండేషన్) -ఆగస్టు 2026
8. నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) -నవంబర్ 2026
9. మద్దువలస ఫేజ్ 2 -జనవరి 2027



10. హిర మండంల ఎత్తిపోతల పథకం -ఏప్రిల్ 2027
11. నాగావళి -చంపావతి నదుల లింక్- జూన్ 2027
12. పోలవరం ప్రాజెక్ట్ -జూన్ 2027
13. బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ (అండర్ టన్నెల్, డ్రైనేజ్ ఛానల్, కొల్లేరు వరకు) -జూన్ 2027
14. ముక్త్యాల ఎత్తిపోతల పథకం -జూన్ 2027
15. వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిర మండలం బ్యారేజ్) -జూలై 2027
16. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 -జూన్ /జూలై 2027
17. హంద్రీ-నీవా ఫేజ్-2 -జూలై 2027
18. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ -జూలై 2027
19. నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) -డిసెంబర్ 2027
20. మూలపల్లి లిఫ్ట్ -డిసెంబర్ 2027
21. మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ -డిసెంబర్ 2027
22. ఝంఝావతి రిజర్వాయర్ -డిసెంబర్ 2027
23. వేదవతి ఎత్తిపోతల పథకం -జూన్ 2028
24. భైరవాని తిప్ప -జూన్ 2028
25. అపర్ పెన్నార్ ప్రాజెక్ట్ -జూన్ 2028

# ఖరీఫ్ రైతుకు అండగా ప్రభుత్వం

- సమృద్ధిగా విత్తనాలు, ఎరువుల పంపిణీ
- ముందస్తు ప్రణాళికతో వ్యవసాయానికి మద్దతు
- మే 15 నుంచే దశలవారీగా సాగునీటి విడుదల
- రైతులకు ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఖరీఫ్-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు సమయానికి అందు బాటులో ఉంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. 2026-27 సంవత్సరానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రూ.294 కోట్ల బడ్జెట్‌తో 7.46 లక్షల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు రాయితీపై సరఫరా చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఖరీఫ్--2026 సీజన్‌కు అవసరమైన 93 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను గత సంవత్సరాల మాదిరిగానే 50 శాతం రాయితీపై సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 30 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను సేకరించి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. మిగిలిన అవసరాల కోసం టీజీఎస్ డీసీ, హెచ్ఐఎల్, ఎన్ఎస్ సీ, ఆంగ్రూ సంస్థల ద్వారా అదనపు విత్తనాల సేకరణ చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## రాయితీపై వరి, వేరుశనగ విత్తనాలు

ఈ ఏడాది 2.20 లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేరుశనగ విత్తనాల సేకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మే 20 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే 1.62 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలను మే 15 నుంచి రాయితీపై రైతులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. చిరుధాన్యాలు, అపరాలు తదితర ఇతర విత్తనాలను జూన్ 15 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొ న్నారు. ఏపీ సీడ్స్ ద్వారా సరఫరా చేసే ప్రతి విత్తనాన్ని సంబంధిత ప్రయోగశాలల్లో నాణ్యతా పరీక్షలు నిర్వహించిన తరువాత మాత్ర మే రైతు సేవా కేంద్రాలకు పంపిస్తున్నామని మంత్రి స్పష్టం చేశా రు. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందించడమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. 2025-26 సంవత్సరం నుంచి గ్రామీణ విత్తనోత్పత్తి పథకానికి ప్రత్యామ్నాయంగా కొత్త విత్తన రకాల పెంపొందించ డానికి తోడ్పాటు అనే సవరించిన సమగ్ర పథకాన్ని అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1,03,901 క్వింటాళ్ల విత్తనోత్పత్తి జరిగిందని, 2026-27 సంవత్సరానికి 1,20,678 క్వింటాళ్ల విత్తనోత్పత్తి లక్ష్యంగా ప్రణాళిక రూపొం దించామని చెప్పారు.

## గత ప్రభుత్వం బకాయిలు పెట్టింది

గత ప్రభుత్వం 2019-20 నుంచి 2023-24 వరకు రాయితీ విత్తనాలు సరఫరా చేసిన సంస్థలకు రూ.476.94 కోట్ల బకాయి లు ఉంచిందని మంత్రి విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించిన పూర్తి చెల్లింపులు ఇప్ప టికే విడుదల చేసిందని, 2025-26 సంవత్సరానికి సంబంధం చిన చెల్లింపుల ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు. రైతులకు వివిధ పంటలపై ఆకర్షణీయమైన రాయితీలు కొనసాగి స్తున్నామని మంత్రి వెల్లడించారు. వరి విత్తనాలకు జిల్లాల వారీగా క్వింటాల్‌కు రూ.500 నుంచి రూ.1000 వరకు రాయితీ, చిరుధాన్యాలకు 50 శాతం, పప్పుధాన్యాలకు 30 శాతం, శనగలకు 25 శాతం, వేరుశనగ మరియు నువ్వులకు 40 శాతం, పచ్చిరొట్ట ఎరువు విత్తనాలకు 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ మండలాల్లో గిరిజన రైతులకు 90 శాతం వరకు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో 80 శాతం వరకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల కొరత లేదు

రాష్ట్రంలో ఖరీఫ్-2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రానికి ఖరీఫ్ 2026 సీజన్‌కు మొత్తం 18.09 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల కేటాయింపు ఉండగా, మే నెల వరకు ఇప్పటికే 3.44 లక్షల మెట్రిక్ టన్నులు కేటా యించబడినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 1 నాటికి 7.13 లక్షల మెట్రిక్ టన్నుల ప్రారంభ నిల్వలు ఉండగా, ఇప్పటివరకు మరో 1.71 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రానికి చేరాయని తెలిపారు. దీంతో మొత్తం 8.84 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు విక్రయించగా, ప్రస్తుతం రాష్ట్రంలో 7.77 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. యూరియా 2.40 లక్షల మెట్రిక్ టన్నులు, డీఏపీ 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, ఎంఓపీ 0.35 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 3.62 లక్షల మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 0.46 లక్షల మెట్రిక్ టన్నుల మేర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఎరువుల సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.

## సాగుకు సమగ్ర నీటి ప్రణాళిక సిద్ధం

ఖరీఫ్-2026 సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సరఫరా పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రైతులకు సమయానికి సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖతో సమన్వయం చేస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నా మని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో నీటి లభ్యత, జలాశ యాల్లో నిల్వలు, కాలు వల మరమ్మతులు, ఖరీఫ్ అవసరాలను సమీక్షించిన అనంతరం మే 15 నుంచి దశలవారీగా సాగునీటి విడుదలకు ప్రభుత్వం సిద్ధమైందని మంత్రి వెల్లడించారు. ఖరీఫ్ పంటల సాగు సాధార ణంగా జూన్ నుంచి ప్రారంభమై అక్టోబర్ వరకు కొనసాగు తుందని, వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ తదితర పంటలకు సమృద్ధిగా వర్షపాతం, సాగునీరు అవసరమవుతాయని తెలిపా రు. ప్రతి జిల్లాలో నీటి లభ్యత ఆధారంగా ఇరిగేషన్ బోర్డు సమావేశాల్లో నీటి విడుదల తేదీలను ఖరారు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గోదావరి డెల్టా పరిధిలో 51.67 టీఎంసీల నీరు

గోదావరి డెల్టా వ్యవస్థ (జీడీఎస్) పరిధిలో ప్రస్తుతం 51.67 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. జూన్ 30 వరకు ఖరీఫ్ అవసరాలకు 38.52 టీఎంసీలు అవసరమవుతాయని, మిగిలిన 13.15 టీఎంసీలతో జూలై 14 వరకు సాగునీటి అవసరాలు తీర్చగలమని చెప్పారు. కాలువల మరమ్మతులు, సిల్టు తొలగింపు, కలుపు నివారణ పనులు ప్రస్తు తం కొనసాగుతున్నాయని తెలిపారు. కాలువల అభివృద్ధి పను లు చేపట్టినందున మే చివరి వరకు పనులు పూర్తి చేసి జూన్ 1 నుంచి నీటి విడుదల ప్రారంభించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు. కృష్ణా డెల్టా వ్యవస్థలో పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుతం 24.43 టీఎంసీల ప్రత్యక్ష నిల్వ ఉందని తెలిపారు. జూన్ నెల ప్రారంభ ఖరీఫ్ అవసరాలకు 18.22 టీఎంసీలు అవసరమవుతాయని చెప్పారు. తాగునీటి అవసరా లకు 4 టీఎంసీలు కేటాయించిన తర్వాత 2.21 టీఎంసీలు మిగులుతున్నాయని పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ప్రస్తుతం అదనపు నీటి లభ్యత లేదని చెప్పారు. కాలువల నిర్వహణ పనులు మే 2 నుంచి ప్రారంభమయ్యాయని, జూన్ 1 నుంచి కృష్ణా తూర్పు డెల్టా, జూలై 1 నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పరిధిలో ప్రస్తుతం 9.22 టీఎంసీల నీరు అందుబా టులో ఉందని తెలిపారు. సాగు పనులు జూన్ రెండో వారంలో ప్రారంభమవుతాయని, వరి నాట్లు జూలై రెండో వారంలో ప్రారంభమయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలువల నిర్వహణ పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

## దశల వారీగా నీటి విడుదల

కడప జిల్లాలోని ఐదు మధ్య తరహా ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 3.905 టీఎంసీల నిల్వ ఉందని తెలిపారు. కాలువల వ్యవస్థ సక్రమంగా సిద్ధంగా ఉండడంతో మే 15 నుంచే నీటి విడుదలకు అవకాశం ఉందన్నారు. అనంతపురం జిల్లాలో గత పదేళ్లలో జులైలోనే నీటి విడుదల ప్రారంభమైన దృష్ట్యా ఈ ఏడాది కూడా జూలై 17 ప్రాంతంలో నీటి విడుదల జరిగే అవకాశముందని తెలిపారు. తుంగభద్ర హై లెవల్ కాలువ పరిధిలో కూడా ప్రస్తుతం నీటి నిల్వలు పరిమితంగా ఉన్నా యని, గత అనుభవాల ప్రకారం జూలైలోనే నీటి విడుదల ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో ప్రస్తుతం మొత్తం 27.07 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా 17.866 టీఎంసీలుగా ఉందని మంత్రి తెలిపారు. తాగునీరు, ప్రారంభ సాగు అవసరాల కోసం మే 15 నుంచి జూన్ 15 వరకు రోజుకు 7,000 క్యూసెక్కుల చొప్పున విడుదల చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గత రెండేళ్లలో రికార్డు స్థాయిలో సాగు

2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగా, 887.90 టీఎంసీల నీటి వినియోగం జరిగినట్లు తెలిపారు. అలాగే 2024-25 ఖరీఫ్‌లో 96.22 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్, వంశధార, తాడిపూ డి, ఎస్ఆర్‌బీసీ, తుంగభద్ర తదితర ప్రధాన ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించినట్లు వెల్లడించారు.

# ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో సరికొత్త రికార్డ్

*సరాసరి 2.49 గంటల్లోనే పరిష్కారం - మంత్రి అచ్చెన్నకు సీఎం ప్రశంసలు - పారదర్శకత, వేగం, సమర్థతపై కితాబు*



అమరావతి(చైతన్యరథం): ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసాధారణ వేగం ప్రదర్శిస్తూ పరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రభుత్వ యంత్రాంగంలో చురుకుదనాన్ని పెంచుతున్నాయి. గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సుమారు 5 గంటల సమయం తీసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు.. ప్రస్తుతం భారీ స్థాయిలో ఫైళ్లు వచ్చినప్పటికీ సరాసరి కేవలం 2 గంటల 49 నిమిషాల వ్యవధిలోనే ఫైళ్లను డిస్పోజ్ చేస్తుండటం పరిపా లనా సామర్థ్యానికి నిదర్శనమని అధికారులు వెల్లడించారు. ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌ను రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి తీసుకురావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజా ప్రయోజనాల పట్ల కట్టుబాటుతో ముందుకు సాగుతున్న మంత్రి అచ్చెన్నాయుడి పనితీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి అచ్చెన్నా యుడు నాయకత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖల పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతోందని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన కార్యాచరణ స్పష్టంగా ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# అమరావతి నడిబొడ్డున అంతర్జాతీయ ఆతిథ్యం

- **'కోర్టుయార్డ్ బై మారియట్' హోటల్‌కు భూమిపూజ**
- **పాల్గొన్న మంత్రులు కందుల దుర్గేష్, టీజీ భరత్**
- **175 గదులు, అత్యున్నత వసతులతో నిర్మాణం**



అమరావతి (చైతన్యరథం): నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పర్యాటక, పారిశ్రామిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతున్నా యి. కృష్ణా తీరానికి సమీపంలో రాజధాని నడిబొడ్డున ప్రతిష్టాత్మక 'కోర్టుయార్డ్ బై మారియట్' హోటల్ ప్రాజెక్టుకు శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. సదరన్ గ్లోబ్ హోటల్స్, రిసార్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ప్రజా రాజధాని అమరావతిలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన 'మారియట్' హోటల్ శంకుస్థాపన జరగడం శుభపరిణామం. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ప్రకారం అమ రావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇటువంటి భారీ ప్రాజెక్టులు పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలుస్తాయి. మారియట్ గ్రూప్ ప్రమాణాలకు అనుగుణంగా 175 రూమ్స్, విశాలమైన స్విమ్మింగ్ పూల్, బ్యాంకెట్ హాల్, బిజినెస్ లాంజ్, మల్టీ కుజీన్ రెస్టారెంట్ తదితర సకల హంగులతో రాజధానికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు ఇది అత్యున్నత స్థాయి వసతిని కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం లింగాయపాలెంలోని ఏపీ సీఆర్డీయే కార్యాల యం ఎదురుగా నిర్మితమవుతున్న ఈ హోటల్ 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని హోటల్ ప్రతినిధులు వెల్లడించారు. అమరావతి లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తాము ఈ హోటల్ నిర్మిస్తుండటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సదరన్ ట్రావెల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, డెల్టా ప్యూర్ కంపెనీలు ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వాములుగా వ్యవహ రిస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య రంగానికి ఈ ప్రాజెక్ట్ ఒక చిరునామాగా మారుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చుక్కల భూములపై రైతులకు హక్కులు



- **త్వరలోనే సీఎం సానుకూల నిర్ణయం**
- **ఒకే ప్లాట్‌ఫాంపైకి రెవెన్యూ, రిజిస్ట్రేషన్**
- **కలెక్టర్ల సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): చుక్కల భూములపై రైతులకు హక్కు లు కల్పించే విషయమై త్వరలో సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. కలెక్టర్ల ఏడో సదస్సులో మంత్రి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో పాటు.. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను అనుసంధానిస్తూ ఒకే ప్లాట్‌ఫాంపైకి తీసుకు రాబోతున్నామని చెప్పారు. 'రైతులే తమ భూపత్రాలను ఆన్‌లైన్‌లో లాక్ చేసుకునే విధానం తెచ్చాం. ఈకేవైసీ ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలిస్తున్నాం. ఇళ్ల పట్టాలిచ్చాక రెండేళ్లకే హక్కులు కల్పిస్తు న్నామని వివరించారు. పట్టణ గరిష్ఠ భూపరిమితి చట్టం కింద నిషేధిత జాబితాలోని స్థలాల క్రమబద్ధీకరణ గడువు తేదీని డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నామని తెలిపారు. 1.36 లక్షల విలేజి సర్వీస్ ఇనాం భూములు, 33,440 ఎకరాల షరతు గల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొల గించామని తెలిపారు.

### 10, 11 తేదీల్లో టీటీడీ ఇంజినీరింగ్ పోస్టులకు

# కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

తిరుపతి (చైతన్యరథం): టీటీడీ ఇంజినీరింగ్ విభాగంలో వివిధ ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి 2026 మే 10, 11 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా 93 పరీక్షా కేంద్రాలలో ఆన్‌లైన్ కంప్యూ టర్ బేస్డ్ టెస్ట్ (జడీ) పరీక్షలు జరుగనున్నాయి. సంబంధిత పోస్ట్ లకు సంబంధించి కేటాయించిన కేంద్రాల్లో పరీక్షలు జరుగను న్నాయి. ఏఈఈ (సివిల్) - 93 కేంద్రాలు, ఏఈఈ (ఎలక్ట్రికల్)- 16 కేంద్రాలు, ఏఈ (సివిల్)- 42 కేంద్రాలు, ఏటీవో (సివిల్) - 42 కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి.

**పరీక్షల షెడ్యూల్**

ఏఈఈ (సివిల్) పోస్టులకు 10వ తేదీన ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, ఏఈఈ (ఎలక్ట్రికల్) పోస్టులకు 10వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు, ఏఈ (సివిల్) పోస్టులకు 11వ తేదీన ఉదయం 9.00 గంటల నుంచి మధ్యా హ్నం 12.00 గంటల వరకు, ఏటీవో (సివిల్) పోస్టులకు 11న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం రెండు గంటల ముందుగానే చేరుకోవాలని టీటీడీ సూచిం చింది. నిర్దేశిత సమయానికి అనంతరం వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, రిస్ట్ వాచ్‌లు తదితర వస్తువులను అనుమ తించరు. హాల్ టికెట్‌లో పేర్కొన్న నిబంధనలు, సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాలని సూచించింది.

## కనులపండువగా వేదనారాయణుడి రథోత్సవం

**- భక్తిశ్రద్ధలతో లాగి పులకించిన భక్తజనం**

**- 9న చక్రస్నానం, ధ్వజావరోహణం**



తిరుపతి (చైతన్యరథం): నాగలాపురం వేదనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం జరిగిన రథోత్సవం భక్తి పారవశ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాయి ద్యాలు, భజనల నడుమ స్వామివారి రథయాత్ర గ్రామ వీధులను ఆధ్యాత్మిక కాంతులతో నింపింది. ఉదయం 6.25 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వేదనారాయణస్వామి మహారథాన్ని అధి ష్ఠించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తులు రథాన్ని లాగి పులకించిపోయారు. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, ప్రబంధం, శాత్తుమొర నిర్వహించి మహా హారతి సమర్పించారు. రథోత్సవం ఆధ్యాత్మికంగా విశిష్టమైన తత్త్వాన్ని తెలియజేస్తుంది. శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, ఆత్మ రథికుడనే భావన ద్వారా ఆత్మానాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తు లకు బోధిస్తుంది. అనంతరం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారు, అమ్మవార్లకు స్నపన తిరుమం జనం వైభవంగా నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు అశ్వవాహన సేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుంచి 11.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7.30 గంటలకు ధ్వజావరోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సూపరింటెండెంట్ శ్రీనివాసు లురెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్ రాయులుతో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 12న ఇంద్రకీలాద్రిపై హనుమాన్ జయంతి



విజయవాడ (చైతన్యరథం): ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై మే 12న హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చనున్నారు. ఈ వేడుకల కోసం దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మే 12న ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభంకానున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న మూడు ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరుగనున్నాయి. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. క్షేత్ర పాలక ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమం చేయనున్నారు. మెట్ల మార్గంలోని ఆంజనే యస్వామి ఆలయంలో అర్చకులు పూజలు నిర్వహించనున్నారు. నాగవల్లీ దళార్చన శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పుష్పాలు, ప్రత్యేక దండలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించనున్నారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవస్థానం పిలుపునిచ్చింది.

## భక్తిశ్రద్ధలతో కోదండరామస్వామివారి ఆస్థానం

తిరుపతి(చైతన్యరథం): అన్నమయ్య జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో శుక్రవారం ఉదయం కోదండరామస్వామివారి ఆస్థానం వైభవంగా నిర్వహిం చారు. శ్రీరామనామ స్మరణ, గోవింద నామసంకీర్తనల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముం చెత్తింది. ముందుగా కోదండరామస్వామివారి ఆలయం నుంచి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ అన్నమాచార్య కళామందిరానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు భక్తిరసభరిత సంకీర్తనలను ఆలపించి శ్రీరామ భక్తిని పరవశింపజేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తుల ను తిరిగి ఆలయానికి తీసుకెళ్లారు. ఉదయం నిర్వహించిన సంగీత కార్యక్రమాల్లో అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు "రామచంద్రు డితడు రఘువీరుడు", "జయతు జయతు మంత్రం జన్మసాఫల్య మంత్రం", "జయ జయ రామ", "రాముడు రాఘవుడు" తదితర సంకీర్తనలను మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. అనంతరం తిరుపతికి చెందిన హేమప్రకాశ్ బృందం గాత్ర సంగీ త సేవ అందించగా.. వేంకటేశ్వర్లు భాగవతార్ హరికథా గానం ద్వారా శ్రీరాముని మహిమను భక్తులకు వినిపించారు. ఈ కార్యక్ర మంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి మేడసాని మోహన్, డైరెక్టర్ లత, కోదండరామస్వామి ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేగంగా ఫైళ్ల పరిష్కారం

- అవేర్ 2.0 ద్వారా విపత్తు, ప్రాణనష్టం నివారణ
- డేటా లేక్‌తో వందల కోట్ల ఆదాకు అవకాశం
- వివిధ రంగాలకు డ్రోన్ టెక్నాలజీ విస్తరణ
- ఫీల్డ్ సందర్శనలను "స్మార్ట్ విజిట్ షెడ్యూలింగ్"
- కలెక్టర్ల సదస్సులో ప్రభుత్వ కార్యదర్శి కాటమనేని భాస్కర్



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సదస్సు శుక్రవారం రెండో రోజు ఈ-ఆఫీస్, ఆర్టీజీఎస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్), డేటా ఆధారిత పాలన, అవేర్, డేటా లేక్ తదితర అంశాలపై ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూ నికేషన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో డేటా ఆధారిత పాలనను మరింత బలోపేతం చేసే దిశగా ఈ ఆఫీస్, ఆర్టీజీఎస్, అవేర్ 2.0, డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్, ఏఐ ఎనేబుల్డ్ పీజీఆర్ఎస్, సీసీటీవీ360, డ్రోన్ టెక్నాలజీ, డిజివెరిఫై వంటి సాంకేతిక ఆధారిత వ్యవస్థల పురోగతి, లక్ష్యాలు, సాధించిన ఫలితాలపై సమగ్ర చర్చ జరిగింది. ప్రభుత్వ శాఖల్లో ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కార వేగం గణనీయంగా పెరిగిందని, గతంలో సగటున ఆరు రోజులు పట్టే ఫైల్ డిస్పోజల్ ప్రస్తుతం రెండు రోజులకు తగ్గిందని వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో కేవలం 10 గంటల్లోనే సుమారు 3,870 ఫైళ్లను పరిష్క రించినట్టు తెలియజేయగా ముఖ్యమంత్రి అభినందించారు.

### అవేర్ 2.0 ద్వారా సత్ఫలితాలు

అవేర్ 2.0 ద్వారా వాతావరణ, జలవనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, మత్స్యశాఖ, విపత్తు నిర్వహణ తదితర రంగాలకు సంబంధించి 67 వినియోగ సందర్భాలు (యూజ్ కేసెస్) అమ లులో ఉన్నాయని వివరించారు. ఉపగ్రహాలు, రాడార్లు, సెన్సర్లు ఆధారంగా ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ప్రాణనష్టం, ఆర్థిక నష్టాన్ని తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. 2025 జూన్--డిసెంబర్ కాలంలో మొత్తం విపత్తు మృతుల్లో 53 శాతం తగ్గుదల నమోదైందని, ముఖ్యంగా వరద మృతులు 75 నుంచి 12కు తగ్గి 84 శాతం తగ్గుదల సాధించబడిందని వెల్లడించారు. తుఫాను "మొంథా" సమయంలో కేవలం 3 మృతులతో చరిత్రాత్మక కనిష్ఠ స్థాయి నమోదైందని తెలిపారు. అయితే మెరుపు ప్రమాదాల్లో మార్పు రాకపోవడంతో నాలుగు జిల్లాల్లో రూ.11.77 కోట్ల వ్యయంతో ఎంపీఎల్ఎస్ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్టు వివరించా రు. అదేవిధంగా మత్స్య సంపద ఉత్పత్తి 1.47 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.54 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగినట్టు తెలిపారు.

### డేటా లేక్‌తో పొదుపు సాధ్యం

డేటా లేక్ ద్వారా వివిధ శాఖల డేటాను సమగ్రంగా అనుసం ధానించి అర్హుల గుర్తింపు, డూప్లికేట్ లబ్ధిదారుల తొలగింపు, సంక్షే మ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించా రు. ఇప్పటివరకు 13 కీలక వినియోగ సందర్భాల ద్వారా వేలాది డేటా లోపాలను గుర్తించి పింఛన్లు, రేషన్ కార్డులు, విద్య, విద్యుత్, మహిళా సంక్షేమం వంటి రంగాల్లో వందల కోట్ల రూపాయలు ఆదా సాధ్యమయ్యే అవకాశాన్ని గుర్తించామని తెలిపారు.

ఉదాహర ణకు రేషన్‌కార్డుల్లో మరణించిన లబ్ధిదారుల తొలగింపుతో సంవ త్సరానికి రూ.37.92 కోట్ల ఆదా, సెర్ప్ లబ్ధిదారుల డేటా లోపాల గుర్తింపుతో రూ.90.96 కోట్ల పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. రాబోయే దశలో ఆరోగ్య పర్యవేక్షణ, వ్యాధి వ్యాప్తి అంచనా, సహజ వ్యవసాయం, కార్మిక సంక్షేమం వంటి 15 కొత్త వినియోగ సందర్భాలను అమల్లోకి తీసుకురానున్నట్టు తెలిపారు.

### పారదర్శకంగా వేగంగా ఫిర్యాదుల పరిష్కారం

ఏఐ ఎనేబుల్డ్ పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత పారదర్శకంగా వేగవంతంగా మార్చడమే లక్ష్యమని పేర్కొ న్నారు. ఏఐ ఆధారిత విశ్లేషణ, వాయిస్ ఆధారిత ఫిర్యాదు స్వీకర ణ, ఓసీఆర్ ఆధారిత డిజిటైజేషన్ వంటి సదుపాయాలు జూన్ 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ అధికారుల కోసం ఏఐ ఆధారిత డిజిటల్ పర్సనల్ అసిస్టెంట్‌ను జూన్ 30 నాటికి అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు. సీసీటీవీ 360 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకుపైగా కెమెరాలను అనుసంధానం చేసి 10 వేలకుపైగా కెమెరాల్లో విశ్లేషణ సామర్థ్యాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. గత ఆరు వారాల్లో 65 కేసుల పరిష్కారం, 22 దొంగిలించిన వాహనా ల స్వాధీనం, 23 మంది అదృశ్యుల గుర్తింపు, 6 మంది నేరస్థుల అరెస్టు సాధ్యమైనట్టు వెల్లడించారు.

### డ్రోన్ టెక్నాలజీ విస్తరణ

డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని వ్యవసాయం, ఆరోగ్యం, గనుల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసింగ్ తదితర రంగా లకు విస్తరించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ వారం వరకు 3508 డ్రోన్ ఫ్లయింగ్ గంటలు నమోదయ్యాయని, అందులో 3233 గంటలు పర్యవేక్షణ, నేర నియంత్రణ కార్యక లాపాలకు వినియోగించామని వివరించారు. డ్రోన్ సిటీ స్థాపన ద్వారా రాష్ట్రాన్ని డ్రోన్ తయారీ, ఆవిష్కరణ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

### ప్రభుత్వ ధృవపత్రాల బ్లాక్‌చైన్ వ్యవస్థ

ఏపీ డిజివెరిఫై ద్వారా ప్రభుత్వ ధృవపత్రాల బ్లాక్‌చైన్ ధృవీకర ణ వ్యవస్థను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 35 రకాల ధృవపత్రాలు ఈ వేదికతో అనుసంధానించబడ్డాయని, అన్ని శాఖ ల ధృవపత్రాలను సమగ్రంగా అనుసంధానించడం తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు.

### "స్మార్ట్ విజిట్ షెడ్యూలింగ్" విధానం

ఫీల్డ్ సందర్శనలను మరింత లక్ష్యబద్ధంగా ఫలితాల ఆధా రితంగా నిర్వహించేందుకు ఆర్టీజీఎస్ ఆధారిత "స్మార్ట్ విజిట్ షెడ్యూలింగ్" విధానాన్ని ప్రవేశపెడుతున్నట్టు వెల్లడించారు. దీని వల్ల ప్రజా సేవలలో లోపాలు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడి సమస్యలను వేగంగా పరిష్కరించడం సాధ్యమవు తుందని పేర్కొన్నారు. ఫీల్డ్ సందర్శనల సమయంలో అధికారులు ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల పరిస్థితి, సేవలు, స్థానిక సమస్యలు, ప్రజాభిప్రాయాలు, తీసుకున్న చర్యలను ఆర్టీజీఎస్ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చి నట్టు వివరించారు.

## వెంకట రాజంపేట వద్ద రోడ్డు ప్రమాదం

**ఒకరి మృతి, ఆరుగురికి గాయాలు - గోల్డెన్ అవర్‌లో 108 సిబ్బంది సేవలు**




కడప(చైతన్యరథం): రాజంపేట మండలం వెంకట రాజం పేట సమీపంలోని కడప - చెన్నై ప్రధాన రహదారిపై లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే 108 అంబు లెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు నాణ్యమైన ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరు గైన వైద్యం కోసం బాధితులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సకా లంలో ప్రాణాపాయం నుంచి కాపాడారు. అత్యవసర సమయంలో 108 సిబ్బంది తక్ష ణమే స్పందించి బాధితులను ఆసుపత్రికి చేర్చడంపట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

## టైర్ల భద్రతపై 108 అవగాహన సదస్సు

**టాక్సీ డ్రైవర్లకు సూచనలు - ప్రమాదాల నివారణకు పిలుపు**

ఒంగోలు(చైతన్యరథం): నగరంలోని టాక్సీ డ్రైవర్లతో 108 భవ్య హెల్త్ సర్వీసెస్ శు క్రవారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించింది. డ్రైవర్ల సంఘం నాయకులు ఎస్.కె.సలీం, సుబ్బా రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం వల్ల టైర్లలో గాలి పీడనం పెరిగి అవి అకస్మాత్తుగా పేలిపోయే ప్రమాదం ఉందని హెచ్చ రించారు. ముఖ్యంగా సుదీర్ఘ ప్రయాణాలు చేసే వాహనదారు లు, టాక్సీ డ్రైవర్లు తమ వాహనాల టైర్ల స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, గాలి పరిమాణం సరి చూసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రయాణ సమయం లో టైర్లు వేడెక్కకుండా తగిన విరామం ఇవ్వాలని, డ్రైవర్లు తమ భద్రతతో పాటు ప్రయాణికుల రక్షణను కూడా దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటించా లని మీడియా కోఆర్డినేటర్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు

- ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా నిర్వహణ బాధ్యతలు
- ఇప్పటికే కూటమి పాలనలో 12 కేంద్రాలు ఏర్పాటు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు (రక్త శుద్ధి) ఏర్పాటు కాబోతున్నాయి. టెండర్ ద్వారా ఎంపిక చేసిన సంస్థ 3 నెలల్లోగా ఈ కేంద్రాల నిర్వహణ బాధ్యత లు తీసుకుంటుంది. ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' (పీఎంఎన్‌డీపీ) కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో (జిల్లా, ప్రాంతీయ, సామాజిక) 61 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయి. అదనపు కేంద్రాలతో కలిపి మొత్తం 73 అందుబాటులో ఉంటాయి. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయి. ఈ సేవలు పూర్తిగా ఉచితం. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వంఏడేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు పెడుతుంది. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకోవాలంటే ఒక్కొక్క సెషన్‌కు కనీసం రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఒక్కొ క్కరికి నెలకు నాలుగైదుసార్లు రక్త శుద్ధి చేయాల్సి ఉంటుంది.

### కిడ్నీ రోగులకు సాంత్వన చేకూర్చేలా

గత వైకాపా (2019-2024) పాలనలో 19 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 12 కేంద్రాలు కొత్తగా ఏర్పడ్డాయి. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు రాబో తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ వెల్లడించారు. 23 నెలల్లో 24 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, కూటమి ప్రభుత్వం రోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

### 12 కేంద్రాలు ఎక్కడెక్కడ..

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రుల్లో ఈ కేంద్రాలు ఏర్పాటుకాబోతున్నాయి. అలాగే నెల్లూరు జిల్లా వెంకట గిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగా మ, పల్నాడు జిల్లా వినుకొండ సామాజిక ఆసుపత్రుల్లో ఈ కేంద్రా లు వస్తున్నాయి. ఒక్కో కేంద్రంలో రక్త శుద్ధి నిర్వహణ కోసం 5 చొప్పున మెషిన్లు సమకూరుస్తారు. ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.85 లక్షలు విలువ చేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలను సమకూరుస్తారు. వీటివల్ల 1,500 మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇవికాకుండా ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద 186 అనుబంధ ఆసుపత్రుల్లోని కేంద్రాల్లో కిడ్నీ బాధితులు ఉచితంగా డయాలసిస్ సేవలు పొందుతున్నారు. పీఎంఎన్‌డీపీ, ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్ట్ కింద కలిపి కిడ్నీ రోగుల కోసం ప్రతి ఏటా సుమారు రూ.165 కోట్ల వరకు కూటమి ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. దీర్ఘకాలంపాటు డయాలసిస్ అవసరమైన వారి ప్రాణాలు ఈ కేంద్రాల ద్వారా నిలబడుతున్నాయి.



# అరకు కాఫీకి ప్రపంచ ఖ్యాతి

- అరుణాచల్‌ప్రదేశ్‌లో సాగుకు ప్రణాళిక
- ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకుంటాం
- ఆ రాష్ట్ర ఏపీఎఫ్‌డీసీ చైర్మన్ నరోంగ్ మైజ్
- ఆదివాసీ రైతుల కాఫీ సాగుపై అధ్యయనం



చింతపల్లి (చైతన్యరథం): అరకు కాఫీకి ప్రపంచ ఖ్యాతి లభించడం శుభపరిణామని అరుణాచల్‌ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ(ఏపీఎఫ్‌డీసీ) చైర్మన్ నరోంగ్ మైజ్ ప్రశంసించారు. శుక్ర వారం అరుణాచల్‌ప్రదేశ్ నామ్సాయి ఎమ్మెల్యే సీజెడ్ నామ్‌సూమ్, ఏపీఎఫ్‌డీసీ వైస్ చైర్మన్ జి.బాకీ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు పి.సుబ్రహ్మణ్యం బృందం చింతపల్లి, జీకేవీధి మండలాల్లో పర్యటించింది. తొలుత చింతపల్లి ఏపీఎఫ్‌డీసీ రీజనల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంలో ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ, జీసీసీ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం జీకేవీధి మండలం చాపగెడ్డలో ఏపీఎఫ్‌డీసీ సాగు చేస్తున్న నర్సరీని పరిశీలించారు. కొత్తగూడెంలో ఆర్గానిక్ పద్ధతిలో కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులతో చర్చించారు. కాఫీ సాగు చేస్తున్న విధానం, ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాఫీ గింజల మార్కెటింగ్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న ప్రోత్సాహం, సహకా రాన్ని బృందం అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా అరుణా చల్‌ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ నరోంగ్ మైజ్ మాట్లాడు తూ ఆంధ్ర గిరిజన రైతులకు కాఫీ సాగు పెనుమార్పులు తీసుకొచ్చినట్టు గుర్తించామన్నారు. ఆదివాసీలు కాఫీని ప్రధాన వాణిజ్యపంటగా సాగు చేస్తున్నారని, తద్వారా అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ప్రపంచ దేశాలు అరకు కాఫీ రుచుల కోసం ఆంధ్ర గిరిజన ప్రాంతం వైపు చూడడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాఫీ సాగును ప్రోత్సహిస్తున్న విధానాన్ని అభినందించారు. అరుణాచల్‌ప్రదేశ్ గిరిజన ప్రాంత ఆదివాసీలతో కాఫీ సాగు చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. రానున్న రోజుల్లో అరుణాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టనున్న కాఫీ సాగుపై ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌నాథ్ రెడ్డి, స్థానిక డీఎఫ్‌వో వైవీ నరసింహరావు, పాడేరు, చింతపల్లి, ఆర్‌వీనగర్ డివిజన్ మేనేజర్లు జి.కృష్ణబాబు, జీఎస్‌వీ సత్యం, పి. రత్నదీప, జీసీసీ జనరల్ మేనేజర్(కాఫీ) వి. ఉమాదేవి, చింతపల్లి డీఎం డి.సింహాచలం, కొయ్యూరు, చింతప ల్లి, జీకేవీధి బ్రాంచి మేనేజర్లు సరమండ విజయకుమార్, చల్లంగి సుగునాథం, రాజుబాబు పాల్గొన్నారు.

# విమానాల లీజింగ్, ఫైనాన్సింగ్‌కు కేంద్రంగా భారత్

**లక్షద్వీప్‌లో త్వరలో సీప్లేన్ కార్యకలాపాలు : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

గుజరాత్: ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతు న్న విమానయాన మార్కెట్‌గా భారత్ వేగంగా పరివర్తన చెందు తోందని, విమానాల లీజుకు, ఫైనాన్సింగ్‌కు ప్రధాన ప్రపంచ గమ్యస్థానంగా మారుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. గాంధీనగర్ లో శుక్రవారం గిఫ్ట్ సిటీలో జరిగిన ఇండియా ఎయిర్‌క్రాఫ్ట్ లీజిం గ్ అండ్ ఫైనాన్సింగ్ సమ్మిట్ 2.0లో మంత్రి కీలకోపన్యాసం చేశారు. ప్రపంచానికి భారతదేశం కిటికీగా గుజరాత్ పనిచేస్తోం దని, విమానాల లీజింగ్, ఫైనాన్సింగ్‌కు ప్రపంచ కేంద్రంగా గిఫ్ట్ సిటీ ఏవియేషన్ ఫైనాన్సింగ్‌ను ఇంటికి తీసుకురావడంలో అగ్రగా మిగా ఉందని పేర్కొన్నారు. రంగంలో విపరీతమైన వృద్ధిని హైలైట్ చేస్తూ భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఆవిర్భవించిందని, 2026లోనే దేశీయ ప్రయాణీకుల రద్దీ 191 మిలియన్లకు చేరుకుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న 1,100 విమానాల సంఖ్య 2035 నాటికి మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. ప్రభుత్వం దృష్టి కేవలం విమానాల విస్తరణపై మాత్రమే కాకుండా ప్రపంచ పరిశ్రమతో పోటీ పడి నడిపించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడంపైనే ఉందని ఉద్ఘాటించారు. 'వికసిత్ భారత్' యొక్క దార్శనికతను సాధించడానికి అవసరమైన విమానాలను దీర్ఘకాలిక ఆర్థిక మౌలిక సదుపాయాల ఆస్తిగా చూడాలని వాటాదారులను కోరారు. ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు లక్షద్వీప్‌లో



సీప్లేన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని ప్రకటించారు. గిఫ్ట్ సిటీలో లీజింగ్ కార్యకలాపాలను పెంచడానికి ప్రధాన ఏవియేషన్ ప్రతినిధులు అనేక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

# చిన్నోడే.. చిచ్చర పిడుగు

- 50 సెకన్లలో 24 రాష్ట్రాల గుర్తింపు
- వరల్డ్ రికార్డ్స్‌లోకి రెండున్నర ఏళ్ల మౌర్య
- బాలుడి తల్లికి ఎమ్మెల్యే అభినందనలు
- ఐదు సెంట్ల స్థలం ఇస్తున్నట్లు ప్రకటన



తూర్పుగోదావరి (చైతన్యరథం): పలక కూడా పట్టని వయసు లోనే రెండున్నరేళ్ల బాలుడు మౌర్య అపారమైన జ్ఞానాన్ని ప్రదర్శిస్తూ వరల్డ్ రికార్డ్స్ సృష్టిస్తున్నాడు. నల్లజర్ల మండలం ఘంటావారి గూడెంకు చెందిన వీరబత్తిన మౌర్య రెండున్నరేళ్ల వయసులోనే మూడు సార్లు వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కాడంటే ఒక్కసారి ఆ చిన్నోడి ప్రతిభ ఏమిటో అర్థమవుతుంది. ఆవపాడు సచివాలయ ఏఎన్ ఎంగా పనిచేస్తున్న రాణి తన కొడుకును అందరిలా కాకుండా విభిన్నంగా పెంచాలని విన్నూత్నంగా ఆలోచించింది. అదే చిన్నోడు మౌర్యను వరల్డ్ రికార్డ్స్‌లో దూసుకెళ్లేలా చేసింది. కేవలం 50 సెకన్ల సమయంలోనే విశాల భారతదేశ మ్యాప్‌లో ఉన్న 24 రాష్ట్రా లను గుర్తించినందుకు మౌర్యకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు సాధించాడు. ఇదేకాకుండా గతంలో కేవలం ఐదో నెలలోనే అన్న ప్రాసన కాకముందే జంతువుల బొమ్మలను, పక్షులను, పండ్లు, పువ్వులను, జాతి నేతలను, జాతీయ పతాకాలను.. ఇలా ఒకటేమిటి దాదాపు వందల్లో బొమ్మల కార్డులను గుర్తించి నోబుల్ వరల్డ్ రికార్డ్సను కూడా అందుకున్నాడు.

**ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రపంచ రికార్డ్**

చిన్నతనంలోనే అద్భుత ప్రతిభను కనబర్చి రికార్డ్ సాధించిన మౌర్య తనకు వచ్చిన నోబుల్ వరల్డ్ రికార్డ్‌ను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేతులమీదుగా అందుకున్నాడు. తల్లి రాణీని ఎమ్మెల్యే ప్రత్యేకించి అభినందిం చారు. ఆమెకు ప్రభుత్వం తరపున ఐదు సెంట్లు స్థలాన్ని ఇస్తున్నట్టు ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్, సమాజసేవకులు మల్లిపూడి రాజారావు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే వాహనాల రిజిస్ట్రేషన్!

- రవాణా శాఖ చర్యలు తీసుకోవాల్సిందే
- లేకుంటే ఆటోమేటిక్‌గా ప్రక్రియ పూర్తి
- కొత్త విధానం అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ఆమోదం లభిస్తే వెంటనే అమలు



అమరావతి(చైతన్యరథం): కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేప ట్టింది. ప్రస్తుతం వాహనానికి డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేశాక.. దానికి రవాణా శాఖ అధికారులు ఆమోదం తెలిపి శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అందుకు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఇకపై 24 గంటల్లోనే ఈ ప్రక్రియ పూర్తికానుంది. ఇటీవల ఈ వ్యవహారం సీఎం చంద్రబాబు వద్ద చర్చకు వచ్చింది. ఎటువంటి జాప్యాలు లేకుండా, వాహనదారులకు వెంటనే రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దాంతో రవాణా శాఖ ఇప్పుడు కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టింది. దీనికి ప్రభుత్వం ఈ వారంలోనే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రమంతటా దాదాపు 27 వేల వాహనాలు శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ అధికారుల వద్ద పెండింగ్లో ఉన్నాయి. కొత్త విధానం అమల్లోకి వస్తే రవాణాశాఖ అధికారులు 24 గంటల్లో ఆ ప్రక్రియ పూర్తిచేయకుండా ఆలస్యం చేస్తే 24 గంటల తర్వాత ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ అయిపోతుంది. కొత్త విధానానికి సంబంధించిన దస్త్రాన్ని రవాణాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారు. అక్కడ ఆమోదం లభించగానే వెంటనే అమల్లోకి రానుంది.

# ఏపీలో ద్రోణి ప్రభావం

**- వచ్చే నాలుగురోజులు పిడుగులతో కూడిన వర్షాలు**


అమరావతి (చైతన్యరథం): కొమొరిన్ నుంచి కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా మధ్యప్రదేశ్ వరకు సముద్ర మట్టానికి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో మంగళవారం వరకు రాష్ట్రంలో మేఘావృతమైన వాతావరణంతో పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.

శనివారం అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంద న్నారు.

ఆదివారం అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

మరోవైపు పోలవరం జిల్లా కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో తీవ్ర వడగాలులు, అల్లూరి జిల్లా జీకే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, రాజానగరం, ఏలూరు జిల్లా వేలేరుపాడు, పోలవరం జిల్లా చింతూరు, మారేడుమిల్లి గుర్తేడు మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.



శుక్రవారం కడపలో 40.8, నంద్యాల జిల్లా పాణ్యంలో 40.7, పోలవరం జిల్లా వీఆర్ పురంలో 40.6, పల్నాడు జిల్లా గురజాలలో 40.5, కర్నూలు జిల్లా నగరడోన, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 40.4, ఏలూరు జిల్లా కుక్కునూరులో 40.3, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 40.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

సాయంత్రం ఐదు గంటలకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 16.2 మి.మీ., పల్నాడు జిల్లా చిలకలూరిపేట, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో 12 మి.మీ, ప్రకాశం జిల్లా ఉప్పుమాగులూరులో 10.5 మి.మీ. వర్షపాతం రికార్డు అయ్యింది.




# అభివృద్ధి రథసారథి... ఆప్యాయతకు వారధి!

## 'అందరివాడు'గా మంత్రి నారా లోకేష్

రాజకీయాల్లో నిజమైన నాయకత్వం ఏమిటనే ప్రశ్నకు కాలం మారుతున్న కొద్దీ సమాధానాలు కూడా మారుతున్నాయి. ఒకప్పుడు నాయకుడు అంటే భారీ కాన్వాయ్‌లు, కఠిన భద్రతా వలయాలు, ప్రజలకు దూరంగా కనిపించే అధికార ప్రతిరూపం అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు ప్రజలు కోరుకుంటున్న నాయకత్వం భిన్నంగా ఉంది. తమ మధ్యకి వచ్చే, తమతో మాట్లాడే, సమస్యలు వినే, చేతులు కలిపే నాయకుడినే ప్రజలు ఎక్కువగా ఆమోదిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే ఈరోజు రాజకీయాల్లో అసలైన బలం అవుతోంది.

ఇటీవల శ్రీసిటీ సమీపంలో జరిగిన మంత్రి నారా లోకేష్ పర్యటనలో కనిపించిన దృశ్యాలు ఈ మారుతున్న రాజకీయ సంస్కృతికి ప్రతిబింబంలా నిలిచాయి. పరిశ్రమల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఆయనకు ప్రజలు చూపించిన ఆదరాభిమానాలు, ఆప్యాయత, దగ్గరితనం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఒక రాజకీయ నాయకుడిని ప్రజలు ఎంతగా దగ్గరగా భావిస్తున్నారన్నది అక్కడి దృశ్యాల్లో స్పష్టంగా కనిపించింది.

### పరిశ్రమల కార్యక్రమం... ప్రజా స్పందనకు వేదిక :

శ్రీసిటీ సమీపంలో Carrier ఏసీ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమం అధికారికంగా పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించినదే. అయినప్పటికీ అక్కడ కనిపించిన ప్రజా స్పందన మాత్రం పూర్తిగా రాజకీయ-సామాజిక చర్చకు దారి తీసింది. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం నాయకులు వేదికపైకి వచ్చి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ లోకేష్ ప్రజల మధ్యకి వెళ్లి వారిని పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు, స్థానిక కార్యకర్తలు... అందరూ ఆయన్ను దగ్గరగా కలవాలని ఉత్సాహం చూపించారు. భద్రతా సిబ్బంది మధ్య నుంచి ప్రజలను దూరంగా ఉంచే ప్రయత్నం జరిగినప్పటికీ లోకేష్ మాత్రం పలుమార్లు ప్రజల దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడం కనిపించింది. ఈ దృశ్యాలు అక్కడి వాతావరణాన్ని పూర్తిగా మార్చేశాయి.

అక్కడి ప్రజలు కూడా ఆయన్ను కేవలం ఒక మంత్రిగా కాకుండా తమ ఇంటి వ్యక్తిలా స్వాగతించడం గమనార్హం. చాలా మంది మహిళలు ఆశీర్వదించడం, యువత సెల్ఫీలు దిగేందుకు పోటీపడటం, స్థానికులు సమస్యలు చెప్పేందుకు ముందుకు రావడం... ఇవన్నీ ప్రజల్లో ఆయనకు ఏర్పడుతున్న అనుబంధానికి సంకేతాలుగా కనిపించాయి.

### ఒక మహిళ భావోద్వేగం.. నాయకుడి స్పందన




ఈ పర్యటనలో ఒక మహిళ అందరి దృష్టినీ ఆకర్షించింది. మండుతున్న ఎండను కూడా లెక్కచేయకుండా లోకేష్‌ను దగ్గరగా కలవాలని ప్రయత్నిస్తుండగా జరిగిన తొక్కిసలాటలో కిందపడిపోయింది. ఆ సమయంలో ఆమెను గమనించిన మంత్రి లోకేష్ వెంటనే ఆగి "కింద పడ్డావా? దెబ్బలు ఏమన్నా తగిలాయా? నేనే మీ దగ్గరకు వస్తున్నా..." అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సంఘటన అక్కడున్న ప్రజల మనసులను కదిలించింది. ఒక నాయకుడు తన కార్యక్రమం మధ్యలో ఆగి ఒక సాధారణ మహిళ పరిస్థితిని గమనించి, కుటుంబ సభ్యుడిలా స్పందించడం ప్రజలకు బాగా నచ్చింది. రాజకీయాల్లో మానవీయత తగ్గిపోతోందని విమర్శలు వస్తున్న సమయంలో ఇలాంటి చిన్న సంఘటనలే పెద్ద ప్రభావం చూపిస్తాయి.

ఆ మహిళ కళ్లల్లో కనిపించిన ఆనందం, చుట్టూ ఉన్న ప్రజల ముఖాల్లో కనిపించిన అభిమానం, అక్కడ వినిపించిన చప్పట్లు... ఇవన్నీ ఆ క్షణాన్ని ప్రత్యేకంగా మార్చేశాయి. "నాయకుడు అంటే ఇలా ఉండాలి", "ఇదే ప్రజానాయకత్వం" అంటూ అక్కడే చాలా మంది కామెంట్లు చేయడం వినిపించింది.

### ప్రజలతో మమేకమవుతున్న రాజకీయ శైలి

ఇటీవలి కాలంలో మంత్రి లోకేష్ ప్రదర్శిస్తున్న రాజకీయ శైలి గతంతో పోలిస్తే భిన్నంగా కనిపిస్తోంది. ఒకప్పుడు కేవలం రాజకీయ వారసుడిగా విమర్శలు ఎదుర్కొన్న ఆయన... ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లి ప్రత్యక్ష సంబంధాలను పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

యువగళం పాదయాత్ర సమయంలో గ్రామాల్లో ప్రజలతో గడపడం నుంచి ప్రారంభమైన ఈ మార్పు ఇప్పుడు మంత్రిగా ఉన్నప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటనలు, యువతతో సమావేశాలు, ఉద్యోగ అవకాశాలపై చర్చలు, పరిశ్రమల పెట్టుబడులపై దృష్టి... ఇవన్నీ కలిసి ఆయనకు "అందుబాటులో ఉండే నాయకుడు" అనే ఇమేజ్‌ను తీసుకు వస్తున్నాయని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం రాజకీయాల్లో ప్రజలు కేవలం మాటలు చెప్పే నాయకులను మాత్రమే కాదు తమ మాటలను వినే నాయకులను కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రజలతో కలిసిపోతున్న తీరు యువతను, మధ్య తరగతి ప్రజలను, మహిళలను ఆకర్షించే అవకాశముందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

### పరిశ్రమలు తెస్తూనే.. ప్రజలతో అనుబంధం :

శ్రీసిటీ పర్యటనలో మరో ముఖ్యమైన అంశం కనిపించింది. ఒకవైపు భారీ పరిశ్రమల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడం, మరోవైపు ప్రజలతో ఆత్మీయంగా కలిసిపోవడం అనే రెండు అంశాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న రాజకీయ శైలి.

Carrier వంటి అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం అంటే ఉద్యోగాలు, మౌలిక వసతులు, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తాయి. కానీ అదే సమయంలో ప్రజలకు "ఈ అభివృద్ధి మన కోసమే" అనే భావన కలగడం కూడా అంతే ముఖ్యం. పరిశ్రమల శంకుస్థాపన కార్యక్రమాన్ని కేవలం అధికారిక ఈవెంట్‌గా కాకుండా ప్రజా కార్యక్రమంగా మార్చడంలో లోకేష్ విజయం సాధించారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సోషల్ మీడియాలో వైరల్ అయిన దృశ్యాలు

శ్రీసిటీ పర్యటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మహిళతో మాట్లాడిన సంఘటన, ప్రజల మధ్య లోకేష్ నడిచిన తీరు, అభిమానులను దగ్గరకు తీసుకున్న విధానం నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

"ప్రజలకు దగ్గరయ్యే నాయకత్వం ఇదే", "లోకేష్‌లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది", "మంత్రిగా కాకుండా ఇంటి అబ్బాయిలా కనిపిస్తున్నాడు", "ప్రజల మధ్య ఉండే నాయకుడికి ఇలానే స్పందన వస్తుంది" వంటి కామెంట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయి.

రాజకీయాల్లో ఇప్పుడు సోషల్ మీడియా ప్రభావం చాలా కీలకం. ప్రజల్లో సహజంగా కనిపించే చిన్న సంఘటనలు కూడా భారీ రాజకీయ సందేశాలుగా మారుతున్నాయి. శ్రీసిటీ ఘటన కూడా అలాంటి ఉదాహరణగా మారింది.

### మారుతున్న రాజకీయ సంస్కృతి

ఒకప్పుడు రాజకీయాల్లో దూరంగా కనిపించడం నాయకుడి ప్రతిష్టగా భావించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రజలు ఇప్పుడు తమతో మాట్లాడే, స్పందించే, అందుబాటులో ఉండే నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల మధ్యకి వెళ్లే రాజకీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. లోకేష్ పర్యటనలో కనిపించిన దృశ్యాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నాయకుడిని కలవడానికి ప్రజలు ఉత్సాహం చూపించడం ఒక ఎత్తయితే నాయకుడు కూడా అంతే ఆత్మీయంగా స్పందించడం మరో ఎత్తు. ఈ రెండూ కలిసినప్పుడు మాత్రమే ప్రజా అనుబంధం బలపడుతుంది.

### "అందరివాడు" అనే ఇమేజ్ వైపు...

రాజకీయాల్లో ఒక నాయకుడి విజయాన్ని నిర్ణయించేది కేవలం పదవి కాదు. ప్రజల మనసుల్లో ఆయనకున్న స్థానం. ఆ స్థానం సంపాదించుకోవడం కోసం సంవత్సరాల పాటు ప్రజల్లో తిరగాలి, వారితో కలిసి నడవాలి, వారి బాధలు వినాలి. అలాంటి ప్రయత్నం ఇప్పుడు లోకేష్ రాజకీయ ప్రయాణంలో స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

శ్రీసిటీ ఘటనలో కనిపించిన స్పందన చూస్తే... ప్రజల్లో ఆయన పట్ల ఒక ఆత్మీయ భావన పెరుగుతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, యువత, స్థానిక ప్రజల్లో ఆయన పట్ల కనిపిస్తున్న సానుకూలత రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశముంది.

చివరగా నాయకత్వం అంటే కేవలం అధికార కుర్చీలో కూర్చోవడం కాదు. ప్రజల మధ్యకి వెళ్లి, వారిలో ఒకరిగా మారి, వారి నమ్మకాన్ని గెలుచుకోవడం. శ్రీసిటీ పర్యటనలో మంత్రి లోకేష్ పట్ల కనిపించిన ప్రజా స్పందన చూస్తే ఆయన ఆ దిశగా అడుగులు వేస్తున్నారనే విషయం స్పష్టంగా తెలుస్తోంది.

ప్రజలు ఇప్పుడు దూరంగా కనిపించే నాయకులను కాదు.. తమతో కలిసి నడిచే నాయకులను కోరుకుంటున్నారు. శ్రీసిటీలో కనిపించిన దృశ్యాలు చూస్తే, "అందరివాడు" అనే ఇమేజ్ వైపు లోకేష్ ప్రయాణం కొనసాగుతోందనే భావన కలగడం సహజమే.

జమ్ము సాయి కల్యాణ్
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# 'తుంగభద్ర'మ్మకు చంద్రన్న అండ



*తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ తెగిపోయిన దృశ్యం*

- **రాయలసీమ రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం**
- **తుంగభద్ర 33 గేట్లు మార్చేందుకు రూ.54కోట్లు ఖర్చు**
- **గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా తుంగభద్ర ప్రాజెక్టు దుస్థితి**
- **బడ్జెట్‌లో రాయలసీమ ప్రాజెక్టులకు రూ.10వేల కోట్ల నిధులు**

తుంగభద్ర... ఈ నది కేవలం రాయలసీమ ప్రాంతానికి ఒక నీటి వనరు మాత్రమే కాదు. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లోని రైతులకు జీవనాడి. లక్షలాది ఎకరాలకు సాగునీరు, కోట్ల మంది ప్రజలకు తాగునీరు అందిస్తోంది. అయితే గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై జరిగిన విధ్వంసం, నిర్వహణ లోపం తుంగభద్ర డ్యామ్‌ను కూడా వెంటాడింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 19వ గేటు తెగిపోయి వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిన చొరవతో 19 వ గేటును అమర్చి 40 టీఎంసీల నీటిని కాపాడారు.

2024 ఆగస్టు 10న తుంగభద్ర డ్యామ్ 19వ గేటు తెగి కొట్టుకుపోవడం గత ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. సుమారు 65 టీఎంసీలకు పైగా నీరు కళ్లముందే వృథాగా పోయింది. ప్రమాదం జరిగిన వెంటనే సీఎం చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించారు. కేంద్రంతో మాట్లాడి నిపుణులను రప్పించారు. అనుభవజ్ఞుడైన నిపుణుడు కన్నయ్య నాయుడుని రంగంలోకి దించి యుద్ధప్రాతిపదికన స్టాప్‌లాగ్ గేట్ డిజైన్ చేయించారు. ఎగువ నుంచి వరద ప్రవాహం భారీగా ఉన్నప్పటికీ కేవలం 5 రోజుల్లోనే ప్రాణాలకు తెగించి స్టాప్‌లాగ్ గేట్ అమర్చడం ద్వారా మరో 40 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగారు. ఇది రాయలసీమపై చంద్రబాబుకు ఉన్న మమకారం.

**33 గేట్లు మార్చేందుకు రూ.54కోట్ల ఖర్చు:**

తుంగభద్ర డ్యామ్ నిర్మించి దాదాపు 70 ఏళ్లు దాటుతోంది. ఇన్నేళ్లలో ఏ ప్రభుత్వమూ గేట్ల శాశ్వత మార్పిడి గురించి ఆలోచించలేదు. కానీ ఒక్క ప్రమాదం నుంచి పాఠం నేర్చుకున్న కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇలాంటి ముప్పు రాకూడదని నిర్ణయించుకుంది. తుంగభద్ర డ్యామ్‌కు ఉన్న 33 పాత గేట్లను పూర్తిగా తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడానికి ఏపీ వాటాగా రూ. 54.42 కోట్లను తక్షణం విడుదల చేసింది. ఇప్పటికే పనులు ప్రారంభం కాగా రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి గేట్ల మార్పిడి పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఏడు దశాబ్దాల్లో చేయని పనిని కూటమి ప్రభుత్వం కేవలం 20 నెలల కాలంలోనే సాకారం చేస్తోంది.

తుంగభద్ర డ్యామ్ పరిరక్షణే కాకుండా మొత్తం రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి చంద్రబాబు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. రూ. 3,873 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా పనులు పూర్తిచేసి 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి సాగునీటిని అందించింది. 250 రోజుల్లో 52.03 టీఎంసీల నీటిని తరలించి రాయలసీమలోని 523 చెరువులను నింపడం ఒక రికార్డు. రూ. 217.70 కోట్లతో శ్రీశైలం డ్యామ్ భద్రతా పనులకు శ్రీకారం చుట్టింది. నిధులు లేక ఆగిపోయిన గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ల మరమ్మతులకు రూ. 60 కోట్లకు పైగా కేటాయించి పూర్తి సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యం:**

సీమ రైతులు దశాబ్దాలుగా తుంగభద్ర ప్రాజెక్టుపైనే ఆధారపడి లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం, ప్రాజెక్టులపై అశ్రద్ధ కారణంగా తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో ప్రమాద స్థితికి చేరింది. ప్రాజెక్టు గేట్లకు ప్రతిఏటా గ్రీసింగ్ చేయడం, తుప్పు పట్టకుండా రక్షణ చర్యలు తీసుకోవడం వంటి కనీస పనులను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. తుంగభద్ర బోర్డులో ఆంధ్రప్రదేశ్ తరపున అత్యంత కీలకమైన సూపరింటెండెంటు ఇంజనీరు (SE) పోస్టును గత మూడేళ్లుగా భర్తీ చేయకుండా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. సరైన పర్యవేక్షక అధికారి లేకపోవడంతో డ్యామ్ నిర్వహణ అస్తవ్యస్తమైంది. ఇది చివరకు గేటు కొట్టుకుపోయే స్థాయికి దారితీసింది. గేట్ల చైన్లు బలహీనపడి 19వ గేటు కొట్టుకుపోయింది. తుంగభద్ర బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెల్లించాల్సిన నిర్వహణ వాటాను సకాలంలో చెల్లించలేదు. దీంతో కాలువల మరమ్మతులు, పూడికతీత పనులు నిలిచిపోయాయి. అనంతపురం జిల్లాకు జీవనాడి అయిన హెచ్ఎల్సీ కాలువలో ఐదేళ్ల పాటు పూడిక తీయకపోవడంతో డిజైన్ ప్రకారం అందాల్సిన నాలుగు వేల క్యూసెక్కుల నీరు అందలేదు. చివరలో ఉన్న ఆయకట్టుకు చుక్క నీరు కూడా చేరలేదు. టీడీపీ హయాంలో ప్రారంభమైన కాలువల లైనింగ్ పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. ఫలితంగా సీపేజీ పెరిగి అనంతపురం రైతులు తీవ్ర సాగునీటి ఎద్దడి ఎదుర్కొన్నారు. ఎల్ఎల్సీ కాలువ కు గండ్లు పడినా పట్టించుకోకపోవడంతో కర్నూలు జిల్లాలోని ఆలూరు, ఆదోని, మంత్రాలయం ప్రాంతాల్లో వేలాది ఎకరాలకు నీరు అందలేదు.

**102 సాగునీటి ప్రాజెక్టుల పనులు రద్దు**

జగన్ పాలనలో రాయలసీమకు దక్కాల్సిన వాటా నీటిని కాపాడటంలో పూర్తిగా విఫలమైంది. అధికారంలోకి వచ్చిన వెంటనే 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమకు జగన్ తీరని ద్రోహం చేశాడు. అలాగే బడ్జెట్‌లో కేటాయింపులు చేయకుండా ప్రాజెక్టులను గాలికొదిలేశాడు. కనీస మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వకుండా ఐదేళ్ల పాలన సాగించాడు. సీమ బిడ్డ అయిన జగన్ రెడ్డి రూ. 12లక్షల కోట్ల బడ్జెట్‌లో సీమ రైతుల కోసం ప్రాజెక్టులకు ఖర్చు చేసింది కేవలం రూ. 2వేల కోట్లు మాత్రమే. హంద్రీ-నీవా, గోరుకల్లు, గాలేరు-నగరి, అలగనూరు రిజర్వాయర్, కేసీ కెనాల్, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు ఐదేళ్లల్లో కేటాయింపులు చేసింది గుండు సున్నా. తన నిర్లక్ష్యం కారణంగానే అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసమై 39 మంది ప్రాణాలు కోల్పోయారు. పింఛా డ్యామ్ దెబ్బతింది. శ్రీశైలం ప్రాజెక్టు పంజ్ పూల్ ప్రమాదం అంచుకు చేరుకుంది. తుంగభద్ర డ్యామ్ గేట్లు తెగిపోయి వేలాది క్యూసెక్కుల నీరు వృథాగా పోయాయి. ఈవన్నీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా జరిగిన తప్పిదాలు.

**22 నెలల్లోనే సీమ ప్రాజెక్టులకు రూ.8వేల కోట్లు ఖర్చు:**

కూటమి ప్రభుత్వం రాయలసీమ సాగునీటి రంగానికి గత ప్రభుత్వం కంటే ఐదు రెట్లు ఎక్కువ నిధులను కేటాయించి జలవిప్లవాన్ని తెచ్చింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ. 2వేల కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 22 నెలల్లోనే రూ. 8వేల కోట్లు ఖర్చు చేసి రాయలసీమ ప్రాజెక్టులకు పునరుజ్జీవం పోసింది. ముఖ్యంగా 2026-27 బడ్జెట్‌లో సాగునీటి రంగానికి కేటాయించిన రూ. 18,224 కోట్లలో ఒక్క రాయలసీమకే రూ. 10,014 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం. హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రధాన ప్రాజెక్టులతో పాటు తుంగభద్ర, శ్రీశైలం, గండలేరు వంటి రిజర్వాయర్ల మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన నిధులు వెచ్చించింది. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానం ద్వారా రాయలసీమను శాశ్వతంగా కరువు రహిత ప్రాంతంగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

**ప్రవీణ్ బోయ**
*అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్*

## తుంగభద్ర HLC & LLC వివరాలు

| అంశం | HLC వివరాలు | LLC వివరాలు |
|---|---|---|
| పూర్తిపేరు | తుంగభద్ర రైట్బ్యాంక్హైలెవల్కాలువ (TBP RBHLC) | తుంగభద్రలెఫ్ట్బ్యాంక్లోలెవల్కాలువ (TBP LBLLC) |
| ప్రారంభస్థానం | తుంగభద్రడ్యామ్కుడివైపు | తుంగభద్రడ్యామ్ఎడమవైపు |
| మొత్తంకాలువపొడవు | సుమారు 196.43 కి.మీ | సుమారు 121 కి.మీ |
| ఆంధ్రప్రదేశ్‌లోపొడవు / ప్రవాహం | సుమారు 91 కి.మీ | ప్రధానంగాకర్నూలుజిల్లాలో |
| డిజైన్డిశ్చార్జ్సామర్థ్యం | 4,000 క్యూసెక్కులు | సుమారు 3,500 క్యూసెక్కులు |
| నీటికేటాయింపు | 32.5 టీఎంసీలు | 29.5 టీఎంసీలు |
| లబ్ధిపొందుతున్నప్రాంతాలు | అనంతపురం, కడపజిల్లాలు | కర్నూలుజిల్లా, |
| ఆయకట్టువిస్తీర్ణం | సుమారు 1.90 లక్షలఎకరాలు | సుమారు 1.51 లక్షలఎకరాలు |
| ప్రధానపంటలు | వేరుశెనగ, వరి, పత్తి, జొన్న, సన్‌ఫ్లవర్ | వరి, పత్తి, మిర్చి, శనగ, జొన్న |



## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2026-27 కేటాయింపులు

| ప్రాజెక్టు పేరు | కేటాయింపు (రూ. కోట్లలో) |
|---|---|
| హంద్రీ-నీవా | 2,621.74 |
| తెలుగుగంగ | 936.87 |
| గాలేరు-నగరి | 665.37 |
| వెలిగొండ | 492.9 |
| కడపఇరిగేషన్ప్రాజెక్టులు | 926.2 |
| కర్నూలుఇరిగేషన్ప్రాజెక్టులు | 479.57 |
| అనంతపురంఇరిగేషన్ప్రాజెక్టులు | 3,160.41 |
| కేసీకెనాల్ | 184.38 |
| పులివెందులకెనాల్ | 130.69 |
| తుంగభద్రహెచ్ఎల్సీ స్టేజ్-1 | 50 |
| తుంగభద్రహెచ్ఎల్సీ స్టేజ్-2 | 53.45 |
| తుంగభద్రఎల్ఎల్సీ | 250 |
| గురురాఘవేంద్ర | 26 |
| శ్రీశైలంకుడిగట్టుకాలువ | 26 |
| గాజులదిన్నె | 11.62 |
| మొత్తంకేటాయింపు | 10,014.21 |

# ఇకపై మరింత ఆకర్షణీయంగా కైలాసగిరి

● భారీ ధమరుకంతో కూడిన త్రిశూలం ప్రారంభం : ఎం.వి ప్రణవ్‌గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఆలోచన విధానంతో ఉత్తరాంధ్రను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్న సందర్భంగా కైలాసగిరిపై 10 అడుగుల ఎత్తుతో 18 అడుగుల వెడల్పు ధమరుకంతో కూడిన సుమారు 65 అడుగుల భారీ త్రిశూలం అన్ని పనులను పూర్తి చేసుకొని శనివారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభించబడుతుందని, శుక్రవారం ఉదయం అక్కడ పనులను క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... ఇప్పటికే కొండపై ఉన్న జిప్ లైనర్, స్కై సైక్లింగ్, తెలుగు మ్యూజియం, రోప్ వే మరియు గ్లాస్ బ్రిడ్జి వంటి వాటి చెంతన మరొక్క అదనపు ఆకర్షణ వచ్చి చేరుతోందన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి శ్రీ మురళీకృష్ణ, శిరీష,అన్నేపు నరసింహ మూర్తి, ఆరిలోవ మల్లేశ్వరరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు రామరాజు, రాంబాబు, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సేవాభావం అలవరుచుకోవాలని ప్రభుత్వ విప్ మరియు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. శుక్రవారం ఉదయం గోపాలపట్నంలోని బాలాజీ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంపును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో స్కౌట్స్ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే గుణం, సామాజిక బాధ్యతను ఇవి నేర్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. బాలాజీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు, స్కౌట్ మాస్టర్లు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి కార్యకర్తల వ్యవస్థను బలోపేతం చేయాలి

● ప్రజా సంబంధాలు మెరుగుపరచాలి

● యూనిట్ వారీగా లక్ష్యాలను పూర్తి చేయాలి

● యూనిట్ క్లస్టర్లకు సూచించిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పట్టణంలో బూత్ స్థాయి కార్యకర్తల బలోపేతానికి కృషి చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతిపురం మున్సిపాలిటీలో గల 30 వార్డుల బూత్ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో బూత్ స్థాయిలో కార్యకర్తల వ్యవస్థను బలోపేతం చేసి . మున్సిపాలిటీలో వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను దగ్గరుండి సమీక్షించాలని, ఆ అభివృద్ధికి గల కారణమైన కూటమి ప్రభుత్వం యొక్క కృషిని ప్రజలకు తెలియపరచాలని , బూత్ ,యూనిట్ క్లస్టర్ కన్వీనర్లకు సూచించారు. వార్డుల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మనకున్న సంబంధాన్ని మరింత మెరుగుపరిచాలని, కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# క్రెడిట్ చోరీకి వైసీపీ బాగా అలవాటు పడిపోయింది

● రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం వైసీపీకి ఏమాత్రం ఇష్టం లేదు... మండిపడ్డ టీడీపీ ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం (చైతన్యరథం): క్రెడిట్ చోరీకి వైసీపీ బాగా అలవాటు పడిపోయిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం వైసీపీకి ఇష్టం ఉండదు. రాష్ట్రాభివృద్ధికి అడ్డు పడుతూ ఆ పార్టీ కుట్రలు పన్నుతోంది. ఏ అభివృద్ధి జరిగినా గతంలో తామే చేసినట్లు నాటకమాడుతోంది. విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. గూగుల్ సమీపంలోని స్థలాలనే మరికొన్ని సంస్థలు కోరుతున్నాయి. డేటా సెంటర్లు మొదటి అడుగు మాత్రమే.. ఇంకా రాబోతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు వస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. భోగాపురంలో రెండు వైపులా రాకపోకలు చేయొచ్చు. రైల్వే జోన్ వల్ల విశాఖ నుంచి మరికొన్ని కొత్త రైళ్లు అడగొచ్చు. విశాఖ నుంచి బెంగళూరుకు రోజూ సర్వీసులు నడిపే ఆలోచన చేస్తున్నాం. విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ అడుగుతాం" అని ఎంపీ తెలిపారు. రైల్వే జోన్ ఏర్పాటు అనేది సున్నితమైన అంశమని, పరిపాలనపై అవగాహన లేకుండా ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. గత 12 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టులు, నిధులు అందించిందని పేర్కొన్నారు. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రానికి ఒక్క శాతం మాత్రమే అభివృద్ధి జరిగిందని, కానీ గత 12 ఏళ్లలో పూర్తి స్థాయి అభివృద్ధి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు వాల్తేర్ డివిజన్‌కు విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్పు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రూ.1.06 లక్షల కోట్ల నిధులు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. రైల్వే శాఖకు ప్రత్యక్ష ఆదాయం లేకపోయినా కేంద్రం అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయిస్తోందని అన్నారు. రాజమండ్రి-విశాఖ మధ్య నాలుగు లైన్ల ఏర్పాటుకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులకు వైసీపీ క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించిన శ్రీ భరత్.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. "నా స్వార్థం కోసం చెబుతున్నానని అనుకోవద్దు.. క్రెడిట్ చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు తెలుసు" అని వ్యాఖ్యానించారు.

**భవిష్యత్తులో కోటి జనాభాతో విశాఖ నగరం మారే అవకాశం**

భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖ భవిష్యత్తుపై కూడా శ్రీ భరత్ స్పందించారు. ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏవియేషన్ యూనివర్సిటీతో పాటు భారీ ఎకోసిస్టమ్ ఏర్పడే అవకాశం ఉందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తయ్యాక ప్రస్తుత విశాఖ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు నిలిపివేయాల్సి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం 25 లక్షల జనాభా ఉన్న విశాఖ భవిష్యత్తులో కోటి జనాభా నగరంగా మారే దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఆరు ఔటర్ రింగ్ రోడ్లు వేసినా జనాభా పెరుగుదలతో ట్రాఫిక్ సమస్యలు కొనసాగుతున్నాయని ఉదాహరణగా పేర్కొంటూ.. "మా విశాఖ నగరాన్ని తాకట్టు పెట్టం. గెలుపోటములతో మాకు సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. గూగుల్ డేటా సెంటర్ కారణంగా మరిన్ని అంతర్జాతీయ సంస్థలు విశాఖపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు. 2028 నాటికి పోలవరం నీరు విశాఖకు అందుతుందని, నగరానికి నీటి కొరత ఉండదని ధీమా వ్యక్తం చేశారు.

**బీజేపీ విశాఖ అధ్యక్షుడు పరశు రామ్ రాజు మాట్లాడుతూ...** రైల్వే జోన్ అంశాన్ని పార్లమెంట్‌లో మొదటగా బీజేపీనే ప్రస్తావించిందన్నారు. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పటి ఎంపీలు ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. 2019లో చంద్రబాబు నాయకత్వంలో రైల్వే జోన్ ప్రకటన జరిగిందని గుర్తు చేశారు. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమి కేటాయించడంతో పాటు జనరల్ మేనేజర్ నియామకం కూడా జరిగిందని తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందని, కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 87 స్టేషన్లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే కోల్‌కతా-చెన్నై మార్గంలో వందే భారత్ రైళ్లకు బెర్త్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

**జనసేన నాయకుడు శివ మాట్లాడుతూ...** రైల్వే జోన్ సాధనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్ర కీలకమని అన్నారు. రైల్వే జోన్ కోసం కృషి చేసిన ప్రధాని మంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అభినందనలు తెలిపారు.

# ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలి

●ఆమదాలవలసలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస (చైతన్యరథం): పట్టణంలో సీవీఏపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆముదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే కూన రవికుమార్, సమస్యలు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజాదర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రతి వినతిపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేయాలని స్పష్టం చేశారు.

# కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు : ఎమ్మెల్యే ఎంజీఆర్




పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు."ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో 24గంటల్లోపే వాహనాల రిజిస్ట్రేషన్

**●త్వరలోనే నూతన విధానం అమల్లోకి... ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**

అమరావతి (చైతన్యరథం): ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా వాహన రిజిస్ట్రేషన్ల విషయంలో కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. దీంతో రాబోయే రోజుల్లో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24గంటల్లోనే పూర్తికానుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 27వేల వాహనాలు శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. నిర్ణీత గడువు లేకపోవటమే దీనికి కారణమని భావించిన సీఎం చంద్రబాబునాయుడు.. వాహనాల రిజిస్ట్రేషన్లు వేగంగా జరిగేందుకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కొత్త విధానాన్ని త్వరలో అమల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. కొత్త వాహనం కొనుగోలు చేసిన తరువాత వాహన రిజిస్ట్రేషన్ల విషయంలో ఎలాంటి జాప్యాలు లేకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీంతో రవాణా శాఖ ఇప్పుడు కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. నూతన విధానానికి సంబంధించిన పత్రాలు రవాణాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారు. అక్కడ ఆమోదం లభించగానే వెంటనే అమల్లోకి రానుంది. వారం రోజుల్లోనే కొత్త విధానానికి ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చే అవకాశం ఉంది. వాస్తవానికి రాష్ట్రంలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కాస్త ఆలస్యంగా జరుగుతోంది. ప్రస్తుత ప్రక్రియ ప్రకారం.. వాహనానికి డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేశాక దీనికి రవాణా శాఖ అధికారులు ఆమోదం తెలిపి.. శాశ్వత రిజిస్ట్రేషన్




ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అందుకు రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఇదే విషయంపై అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. తాత్కాలిక రిజిస్ట్రేషన్‌తో పాటు శాశ్వత రిజిస్ట్రేషన్ అధికారాన్ని వాహన డీలర్‌కే అప్పగించే అంశాన్ని పరిశీలించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. అయితే. ఈ విధానం వల్ల న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందని, రవాణా శాఖ వద్దే రిజిస్ట్రేషన్ అధికారం ఉండాలని అధికారులు సూచించారు.

# రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం... ఎండలు... వానలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మే నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. మే నెల మొదటి వారంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయి. రానున్న రెండు వారాలు డేంజర్ అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పగటి వేళ బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడి పోతున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. దాదాపు నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే అదే సమయంలో సాయంత్రం వేళ వానలు పడుతున్నాయి. అకాల వానలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నట్లుండి వర్షాలు పడుతుండటంతో ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏపీలోనూ సెగ గాలులు...**

ఆంధ్రప్రదేశ్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. నలభై ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మాడిపోయే ఎండలతో పాటు వానలు కూడా పడుతాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కర్ణాటక నుంచి వస్తున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో అకాల వర్షాలు పడుతున్నాయని చెబుతున్నారు. మరోవైపు వేడిగాలుల ఉధృతి మరింత పెరిగింది. దక్షిణ కోస్తా, ఉత్తర కోస్తా ప్రాంతంలో తేలిక పాటి వానల లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాయలసీమలోనూ అక్కడక్కడ వానలు పడతాయని తెలిపింది.

**తెలంగాణలోనూ దంచి కొడుతున్న ఎండలు...**

తెలంగాణలోనూ ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అదే సమయంలో అకాల వర్షం కూడా రైతులను నిలువునా ముంచేస్తుంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో నిన్న కురిసిన భారీ వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. అయితే ఇదే సమయంలో పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఈరోజు రేపు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు, ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# రెండేళ్లలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

**● 79వ రోజు ప్రజల వద్దకు భాష్యం ప్రవీణ్ 100 రోజుల 100 గ్రామాల కార్యక్రమం**



పెదకూరపాడు (చైతన్యరథం): 79వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ క్రోసూరు మండలం ఊటుకూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలకు లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటికే 60శాతం రోడ్లను నిర్మించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రికి వివరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో అవసరమైన నిధులను తెచ్చి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి కోసం 12కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. 20 లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైనేజీలు సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల, గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపవరంలో 60 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



ముసునూరు (చైతన్యరథం): ఏలూరు పార్లమెంటరీ పరిధి నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం గోపవరంలో వైసీపీ నుంచి 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఫోకస్ బూత్‌లు 98,99 పరిధిలో చేరిన వారికి మంత్రి కొలుసు పార్థసారథి సూచనల మేరకు ఆ గ్రామ టీడీపీ నాయకుడు గణేష్ ఆధ్వర్యంలో ముసునూరు మండల శాఖ అధ్యక్షుడు గద్దె రఘుబాబు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఫోకస్ బూత్ అబ్జర్వర్ మాల్యాద్రి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతో తాము టీడీపీలో చేరామని వారు తెలిపారు. దీంతో ముసునూరు మండలంలో టీడీపీ మరింత బలపడిందని స్థానిక నాయకులు చెప్పారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**●అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**

**●గుంటూరు తూర్పులో ప్రజా దర్బార్... అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో సెంటు స్థలం ఇచ్చామని పట్టా చేతిలో పెట్టారు.. కానీ స్థలం ఎక్కడ ఉందో చూపించ లేదని, రేషన్ కార్డులు, పింఛన్లపై ఎమ్మెల్యే నసీర్ కు అర్జీలు అందజేశారు. వివిధ సమస్యలపై అర్జీలు దాఖలు కాగా కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ఫోన్ లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. త్వరలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని, ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు. దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. అగ్గిపెట్టెలాంటి సెంటు భూమి ఇచ్చి నిరుపేదల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి ప్రజలతో శభాష్ అనిపించుకున్నారని వివరించారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

**● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు**



ప్రత్తిపాడు (చైతన్యరథం): గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 1000కి పైగా సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన సమస్యలలో కేవలం 6 మాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.

జోన్ - 3
(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)
చైతన్యరథం

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డెవలప్‌మెంట్

**●ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులతో కలసి రూ.43 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి సమగ్రతను కాపాడుతూనే డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి పట్టణంలో రూ.43 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత పట్టణంలోని 6వ వార్డులోని బింగి రామ్మూర్తి పార్క్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు అనంతరం 7వ వార్డులో రూ.23 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, శంకుస్థాపన చేశారు. అనంతరం ఇరువరు నాయకులు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రజలకు కష్టాల నుంచి ఉపశమనం : ప్రత్తిపాటి**

కూటమి పార్టీల పరస్పర సహకారం, సమన్వయం ప్రజలకు, రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తోందని, ఎన్డీయే ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే, భావితరాలకు ఎనలేని ప్రయోజనాలు కలుగుతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ లో జరుగుతున్న డబుల్ స్పీడ్ డెవలప్ మెంట్, సమగ్ర పాలన వల్లే గత పాలకుల అసమర్థ పాలన.. కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు.

**సంక్షేమం అమల్లో చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ విభిన్నమే : ఎంపీ లావు**

గత పాలకులు విస్మరించిన అభివృద్ధిని.. నేడు చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని, ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ ప్రజలకు మేలైన సంక్షేమం, సుస్థిర అభివృద్ధిని అందిస్తున్నారని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. మౌలిక వసతుల కల్పన, సంక్షేమంలో చంద్రబాబు ఆలోచనవిధానం ఎప్పుడూ విభిన్నమేనని, రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా.. ఆర్థిక కష్టాలున్నా లెక్కచేయకుండా ప్రజల సంతోషానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలు అనుసరించేలా, అసూయ చెందేలా, కూటమి ప్రభుత్వ సుపరిపాలన కొనసాగుతోందని ఎంపీ చెప్పారు.

## సేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందడుగు

**●మజ్జిగ పంపిణీ చేసిన గద్దె క్రాంతి కుమార్, భవకుమార్**




విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర స్థాయి నుంచి బూత్‌స్థాయి వరకు ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ సేవా దృక్పథంతోనే ముందుకు సాగుతారని ఇది తెలుగుదేశం పార్టీ సేవా విధానానికి నిదర్శనం అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 16వ డివిజన్ రామలింగేశ్వర నగర్ సర్వీస్ రోడ్ కె. బిల్డింగ్ సమీపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కీ. శే గోగుల రమేష్ జయంతి సందర్భంగా గోగుల బ్రదర్స్ ఏసుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్, బొప్పన భవ కుమార్‌లు ప్రారంభించి వాహన దారులకు మజ్జిగ, సుగంధి వాటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్, బొప్పన భవకుమార్‌లు మాట్లాడుతూ... ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాజకీయాల సమయంలోనే రాజకీయాలు చేస్తుందని మిగతా సమయం అంతా సేవాదృక్పథంతో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు శ్రేణులు ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి సమయంలో అండగా నిలబడటం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ప్రజాసేవనే ప్రధాన సిద్ధాంతంగా తీసుకుని ముందుకు సాగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అదే సేవా భావనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి గ్రామం మరియు ఉయ్యూరు టౌన్‌లలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కేడీసీసీ బ్యాంక్ (కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ప్రారంభించారు. మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఆలోచనతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో బాటసారులు, కార్మికులు మరియు ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేడీసీసీ బ్యాంక్ చేపట్టిన ఈ చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేడీసీసీ బ్యాంక్ అభినందనీయమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తాగునీరు, మురుగు కాలువల సమస్యలు లేకుండా చూడండి

**●అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గములో ఉన్న చిన్న, సన్నగల్లీలో కూడా తాగునీరు, మురుగు కాలువల సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, అధికారులకు సూచించారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యలను విని వెంటనే స్పందించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, తాగునీరు, మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణం వంటి పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. భారత్‌పేటకు చెందిన పొందూరు అనురాధ తనకు ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే వడ్లమూడి వెంకట నారాయణ తనకు తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, అర్హత మేరకు సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 42వ డివిజన్‌కు చెందిన జే. వెంకటేశ్వరావు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఇదే సందర్భంగా గుజ్జనగుండ్ల మసీదు ఆర్చి రోడ్డు ప్రాంత ప్రజలు తమ కాలనీలో మంచి నీటి పైప్‌లైన్, మురుగు కాలువ మరియు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు యువకులు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బెజ్జం అనిల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## త్వరలో పెన్షన్‌లపై ప్రభుత్వం కొత్త పాలసీ : ఎంపీ కేశినేని శివనాథ్

**●విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 45వ డివిజన్ ప్రజదర్బార్‌లో వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ప్రజల నుండి నేరుగా సమస్యలు అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు యువనేత మంత్రి లోకేష్ సూచనల మేరకే ప్రజా దర్బార్ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎక్కడ ఏర్పాటు చేసిన ప్రజలు అనేక సమస్యలతో ప్రజాదర్బార్‌కు వస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అనేక ఇబ్బందుల వల్ల ప్రజలు ప్రజాదర్బార్‌కు వస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విజయవాడలో ఉన్న అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో పాటు విజయవాడ పార్లమెంట్‌లో ఉన్న ప్రజాప్రతినిధులు అంతా కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లామని ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలు అన్నిటిపై సానుకూలంగా స్పందించి తగిన రీతిలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. అనేకమంది ప్రజలు పెన్షన్స్‌పై సమస్యలు వచ్చాయని త్వరలోనే ప్రభుత్వం కొత్త పాలసీని పెన్షన్స్‌పై తీసుకురానిందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుగానే ఉంటుందని ఇది మీ అందరి ప్రభుత్వమని ప్రజలకు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ పథకాలు అని ఒక్కొక్కటిగా అమలు చేశామని గత ప్రభుత్వంలో ఎవరు ప్రజల దగ్గరకు వెళ్ళిందే లేదని అన్నారు. జీవో నెంబర్ 30ని త్వరలోనే తీసుకువచ్చి ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వటం జరుగుతుందని చిన్ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి కృష్ణ గ్రంథాలయ చైర్మన్ వీం బేగ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్, చంద్రబాబులకు అల్లాహ్ శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలి

**●మంగళగిరిలోని నూర్ మసీద్ లిఫ్ట్ ప్రారంభించిన ఏం.ఎ షరీఫ్**



మంగళగిరి (చైతన్యరథం): ఆర్టీసీ డిపో వద్ద పావురాల కాలనీలోని నూర్ మసీద్‌లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సొంత నిధులు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను శు క్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు హాజీ ఎంఎం షరీఫ్ హాజరై లిఫ్ట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మసీదు వ్యవస్థాపకులు అలీ, మూడు అంతస్తుల మసీదు నిర్మాణం పూర్తి చేసి ఇక్కడ ఇస్లామి ఆధ్యాత్మికపరమైన ప్రార్థనలు చేసుకోవడానికి, ఖురాన్ నేర్చుకోవడానికి చక్కటి వసతులు చేయడం అభినందనీయమన్నారు. మంత్రి లోకేష్ ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి లిఫ్ట్ ఏర్పాటు చేయడం వలన వృద్ధులు, పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంత్రి లోకేష్ సహకారానికి ఆయన అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలోనే కాకుండా 175 నియోజకవర్గాల్లో మైనార్టీలకు సంబంధించిన విషయాల్లో మత విశ్వాసాల ఆచరించే విధానంలో మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకరిస్తున్నారన్నారు. వారికి అల్లాహ్ సంపూర్ణ ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ఆయన అన్నారు.

# వైసీపీ పాపాలతో తప్పుల తడకలుగా భూరికార్డులు

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): ఊళ్లకు ఊళ్లపై కక్షకట్టి నిషేధిత జాబితాలో చేర్చారుప్రతి తప్పును సవరించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నాం రెండో పంట విషయంలో రైతులు ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెరుకుమూడి, గురివిందపూడి, కొమ్మలపూడి రైతులకు పాసుపుస్తకాలు సోమిరెడ్డి అందించారు. ప్రజా దర్బార్ లో భాగంగా ప్రజల నుంచి అర్జీల స్వీకరణ ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం తప్పుల కుప్పగా మిగిల్చిందన్నారు. ప్రత్యేకంగా కొన్ని గ్రామాలపై కక్షకట్టి ఊళ్లకు ఊళ్లను 22ఏలో చేర్చారన్నారు.

రైతులు రుణాలు పొందడంతో పాటు బ్యాంకులో రుణాలు పొందేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పొదలకూరు మండలం పార్లపల్లి, మర్రిపల్లి గ్రామాల సమస్యను పరిష్కరించామన్నారను. వెలికంటిపాళెం భూములకు గయాలు నుంచి విముక్తి కల్పించాల్సివుందిమహ్మదాపురం గ్రామ రైతుల సమస్య కూడా ఇంకా పరిష్కారం కాలేదు రికార్డులను సరిదిద్దడం రెవెన్యూ అధికారులకు పెద్ద టాస్క్ గా మారిందిఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ పాసుపుస్తకాల్లోని తప్పులను సరిదిద్దుతున్నామన్నారు. రైతుల విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. మైక్రో ఇరిగేషన్, యాంత్రీకరణ పూర్వ వైభవం సంతరించుకుంటున్నాయి వైసీపీ ఐదేళ్ల పాలనలో మైక్రో ఇరిగేషన్ , యాంత్రీకరణను పూర్తిగా పక్కనపెట్టేశారు కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో వివిధ ఉపకరణాల సబ్సిడీ కోసం రూ.81 లక్షలు విడుదలయ్యాయి జలధార కార్యక్రమంలో భాగంగా చిన్నతరహా నీటివనరులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు రూ.3.50 కోట్లతో సాగునీటి సంఘాల పరిధిలో కాలువలు బాగుచేసుకోనున్నారు ఎలినినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వార్తలు వస్తున్నాయి...రెండో పంట విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సివుందన్నారు.

# భూకబాలు, కోర్టుల్లో స్టే తెచ్చుకోవడాలు

## కాకాణి కంత్రీ గ్యాంగ్‌కు అలవాటే

సర్వేపల్లి (చైతన్యరథం): రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు కొట్టేసిన జీకేఎస్ కంపెనీ ఎవరిది...ఆ కంపెనీ ఎండీ ఎటుపోయాడు...ఎండీలుగా నలుగురు కృష్ణులు ఎందుకు మారారో చెప్పాలని సర్వేపల్లి ఎమ్మెల్యేసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిలదీశారు. మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని కాకాణికి హితవు పలికారు. మనుబోలులో మీడియాతో మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి మతి చలించినట్టుగా ఉందన్నారు. పూడిపర్తిలో పూజారి తన పొలానికి మట్టితోలుకున్నా, సోమిరెడ్డి దోపిడీనే బీజేపీ నాయకుడు మురళి వెంకటాచలంలో వినాయకుడి విగ్రహం పెడితే...సోమిరెడ్డి భూకబ్జా అంటారు. కాకుటూరులో శివాలయం పక్కన గ్రామస్తుల అంగీకారంతో సిమెంట్ రోడ్డు వేసుకుంటే...శివుడికి సోమిరెడ్డి శఠగోపం పెట్టాడంటారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడటమేనా...మేం ఎప్పుడూ అలాంటి బతుకు బతకలేదు రాజకీయాల్లోకి వచ్చాక ఉన్న ఆస్తులు అమ్ముకున్నాం కానీ..ఊరోళ్ల ఆస్తులు కొట్టేయలేదని ఎద్దేవా చేశారు. వావిలేటిపాడులో దళితుల భూములు ఆక్రమించలేదన్నారు. సర్వేపల్లిలో గిరిజనుల భూములను అమ్మేసుకోలేదన్నారు. మరుపూరులో 57 ఎకరాలు, మరో 16 ఎకరాలు బినామీ పేర్లతో ఎక్కించుకోలేదన్నారు. రామదాసుకండ్రిగలో 57 ఎకరాలను రాత్రికి రాత్రి అల్లుడి పేరుతో రాయించుకోలేదన్నారు. ఇప్పుడు అల్లుడు ఎటు పోయాడో తెలియదు బద్దెవోలు క్రాస్ రోడ్డు వద్ద ఇరిగేషన్ స్థలం ఆక్రమించి దాబా కట్టుకోలేదన్నారను. భూదోపిడీలకు పాల్పడటం...కోర్టుల్లో స్టే తెచ్చుకోవడం కాకాణి అండ్ గ్యాంగ్ కు అలవాటుగా మారిపోయిందన్నారు. దేవుడి భూములు, పేదోళ్ల పొలాలు కొట్టేసే స్థాయికి మేం దిగజారలేదన్నారు. ఆస్తులు కోల్పోయినా గౌరవంగానే బతుకుతున్నామన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రెండు హైస్కూళ్లు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పేదల కాలనీకి 9 ఎకరాలు భూమిలిచ్చిన కుటుంబం తమదని సోమిరెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం రావూరు వారి కండ్రిగలోనూ 5.50 ఎకరాలను పేదల కాలనీకి ఇచ్చాం..సుమారు రూ.80 కోట్ల విలువజేసే 14.5 ఎకరాలను పేదల కోసం ఇస్తే సిగ్గులేకుండా నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆ ఎదవ బతుకు మేం బతకమని గుర్తుంచుకో రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు పొందిన జీకేఎస్ కంపెనీ ఎవరిది.. ఎండీగా మీ అల్లుడు ఎందుకు తప్పుకున్నాడు...నలుగురు కృష్ణులు ఎందుకు మారారు మా మీద నోటికొచ్చినట్టు విమర్శలు చేయడం కాదు..ముందు వీటికి సమాధానాలు చెప్పు డ్రైన్ల నిర్మాణం పేరుతో నుడాలో రూ.27 కోట్లు డ్రా చేశారు. ఎక్కడ ఏ కాలువలో మురుగునీరు సాఫీగా పారుతుందో కాకాణి చూపించగలడా అని నిలదీశారు.





# 168 అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చినతరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు కాకముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తయిన, జరుగుతున్న, టెండర్లు పిలిచిన అతి త్వరలో టెండర్లు పిలవబోతున్న అభివృద్ధి పనుల విలువ అక్షరాల 658 కోట్ల రూపాయలని వివరించారు. ఈ నెల 15వ తేది ఉదయం 8గం॥లకు 17 కోట్ల రూపాయల వ్యయంతో 168 అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అదేరోజు, అదే సమయానికి మొత్తం 168 చోట్ల ఒకేసారి శంకుస్థాపనలు జరుగుతాయన్నారు. ఎక్కడికక్కడ ప్రజలే శంఖుస్థాపకులని వివరించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి స్థానిక నేతలే ముఖ్య అతిధులుగా పాల్గొంటారన్నారు. ఇంతటి అభివృద్ధికి ఆశీస్సులు అందించిన రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, అన్నిరకాలుగా సహకరిస్తున్న మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, శాసనమండలి సభ్యులకు ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు. గత వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విధానాలతో రాష్ట్రం ఆర్ధికంగా దివాళాతీసినా తన అపార పరిపాలన అనుభవంతో ఈ వయసులో కూడా రాష్ట్ర ప్రజల కోసం కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానన్నారు. _ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, క్లస్టర్ ఇంఛార్జులు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

## 47వ డివిజన్‌లో డాక్టర్ గణేష్ కుమార్ బృందం విస్తృత పర్యటనలు



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారంపై టీడీపీ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు మార్గదర్శకత్వంలో, 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ బృందం ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను స్వయంగా తెలుసుకుంటోంది. శానిటేషన్ పనులు, పరిశుభ్రత, తాగునీటి సమస్యలు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ సమస్యలు, వితంతు పెన్షన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వెంటనే పరిష్కార చర్యలకు శ్రీకారం చుడుతున్నారు. మెగా పైప్‌లైన్ వాటర్ షిఫ్టింగ్ పనుల సందర్భంగా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఉదయం వేళల నుంచే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడం స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.ధర్మవరం సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు హయాంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో 2014, 19 మధ్య చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం ప్రజల్లో మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ఇంటింటికీ పైప్‌లైన్ కనెక్షన్లు, ఉయ్యాల కాలువపై స్లాబ్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్, పార్కుల అభివృద్ధి వంటి అనేక పనులు అప్పట్లో వేగంగా పూర్తయ్యాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురైన పలు పనులు ప్రస్తుతం మళ్లీ పునరుద్ధరించబడుతూ ప్రజలకు అందుబాటులోకి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పుడు మళ్లీ మంచి రోజులు వచ్చాయి... ప్రజల సమస్యలు వింటున్న ప్రభుత్వం వచ్చింది" అంటూ ప్రతి కుటుంబం కూటమి పాలనపై సానుకూల అభిప్రాయాలు వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమాల్లో డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఫిరోజ్ భాయ్, ఉపాధ్యక్షుడు మధనంబేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, నెల్లూరు నగర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు బొందిలి సురేంద్ర సింగ్, గుప్తా పార్క్ ఇంచార్జ్ గుంజి రత్నమ్మ, రంజిత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖాధిపతులతో ఎమ్మెల్యే ఎమ్మెస్ సమీక్ష

## 100 శ్మశానాల పనులు పూర్తి చేయాలని ఆదేశాలు



మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో వివిధ వర్గాలకు అందించేందుకు నిర్దేశించిన 100 శ్మశానవాటికల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఉపాధిహామీ ఏపీఓలు సంబంధిత అధికారులకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షుడు రాజు ఆదేశాలు జారీ చేశారు. మడకశిర క్యాంపు కార్యాలయంలో మండలస్థాయిలోని వివిధ శాఖల అధికారులతో రాజు సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై అధికారులను ఆరా తీశారు. నియోజకవర్గవ్యాప్తంగా 100 శ్మశానవాటికలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, జంగిల్ క్లియరెన్స్ చేయాలని, త్వరితగతిన వాటిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆదేశించారు. ప్రజలు ఎవరూ తాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిదేనని సూచించారు. ఎప్పటికప్పుడు మండలస్థాయిలో సమీక్షలు నిర్వహించుకుని, గ్రామాల్లో తాగునీటి పరిస్థితులపై ఆరా తీయాలని ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. హంద్రీనీవా సుజల స్రవంతి(హెచ్.ఎన్.ఎస్.ఎస్.) అధికారులతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సమీక్ష నిర్వహించారు. మడకశిర బైపాస్ బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి, కాలువల పూడికతీత, రోళ్ల, ఆగళి మండలాల్లో పెండింగ్ పనులపై ఆరా తీశారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. మడకశిర నియోజకవర్గానికి హెచ్.ఎన్.ఎస్.ఎస్. ద్వారా సమృద్ధిగా నీరు రావాలని, మడకశిర ప్రజల కల నెరవేరేలా అధికారులు చొరవతో పనిచేయాలని ఆదేశించారు.



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపిస్తూ, ప్రమాదవశాత్తు మరణించిన ఓర్వకల్లు మండలం లోద్దిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (44) జనవరి నెలలో బైకు ప్రమాదం లో మరణించడం తో రూ.5 లక్షల ప్రమాద భీమా పత్రాలను వారి గ్రామం లో ఇంటివద్దకు వెళ్లి వారి కుటుంబానికి పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి  అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.



అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు చెందిన 15మంది లబ్ధిదారులకు 6.24లక్షల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఆయా గ్రామాలు, మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామానికి చెందిన సావిత్రమ్మ ప్రమాదవశాత్తు మరణించగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న కారణంగా ఆమెకు ఐదు లక్షల ప్రమాదభీమా మంజూరు కాగా  ఆ పత్రాలను ఆమె కుమారుడు మణివర్ధన్‌కి ఎమ్మెల్యే పరిటాల సునీత అందచేశారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

## విద్యుత్ శాఖ అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



ధర్మవరం (చైతన్యరథం): పట్టణంలోని చాలా కాలనీల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని.. వాటి పరిష్కారం దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు కాలనీల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. విద్యుత్ లైన్లు, స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యల గురించి శ్రీరామ్‌కు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, భూ సమస్యలు, పింఛన్లు వంటి వాటిపై కూడా అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఇటీవల ఎక్కువగా విద్యుత్ సమస్యలు కనిపిస్తున్నాయని.. వాటిపైనే ప్రజలు ఎక్కువగా అర్జీలు ఇచ్చారన్నారు. ప్రజలు ఎక్కువగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తెలిసిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళు_న్నామని ఆయన వివరించారు. పట్టణంలో చాలా చోట్ల డ్రైనేజీ సమస్యలు కూడా కనిపిస్తున్నాయని మున్సిపల్ అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే మంజూరయ్యే అవకాశం ఉందని.... ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీరామ్ తెలిపారు.

# రూ. 2 40 కోట్ల సీఎమ్మారెఫ్ చెక్కుల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 2 కోట్ల 40 లక్షల విలువైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ క్రమంలో భాగంగా ఈరోజు 5 లక్షల 92 వేలు విలువైన 15 చెక్కులు ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరావమ్ చేతులమీదుగా పంపిణీ జరిగింది. వీటిలో తాడిమర్రి మండలం, తాడిమర్రికి చెందిన సాకే రవి కి రూ. 52,624, తాడిమర్రి కి చెందిన ఎస్ రాజేష్ కి రూ. 41,869 చెక్కును అందించారు. ధర్మవరం రూరల్ మండలంలోని గొట్లూరు సి మంజునాథ్ కి రూ. 43,000, మల్కాపురంకి చెందిన కప్పల నాగమ్మ కి రూ. 27,541, నిమ్మలకుంట కి చెందిన వానార్చు అరవిందమ్మ కి రూ. 63,507 గొట్లూరు కి చెందిన నిస్టురు చిన్న బాబు కి రూ. 30,000, బిల్లు బొమ్మయపల్లి కి చెందిన బిల్లు నరసింహులు కి రూ. 47,914, ఉప్పినేసినపల్లి కి చెందిన బుట్రా చిన్న నారాయణ కి రూ. 37,724 చెక్కులను అందించాను. అలాగే ధర్మవరం అర్బన్ గీతా నగర్ కి చెందిన సకల లక్ష్మీ దేవి కి రూ. 37,465, రాజేంద్రనగర్ కి చెందిన పామిశెట్టి ప్రసాద్ కి రూ. 25,000, ముదిగుబ్బ మండలంలో బుధనంపల్లి దుర్గం సౌభాగ్యమ్మ కి రూ. 47,708, గీతా నగర్ కి చెందిన టి శ్రీధర్ నాయుడు కి రూ. 26,168, దిగువ్వపల్లి కి చెందిన కె కృష్ణమ్మ కి రూ. 25,166, సానేవారిపల్లి కి చెందిన జి చిన్న హుస్సేన్ కి రూ. 40,795, జోన్నకొత్తలపల్లి జాస్తి దీపిక కి రూ. 45,900 అందించారు.









పెనమలూరు నియోజకవర్గ యువ నాయకులు బోడే వెంకట్ రామ్  జన్మదిన శుభాకాంక్షలు  తెలుపుతున్న  ధర్మవరపు సాంబశివరావు

## వివాహ ఆహ్వానం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి నివాసంలో కలిసి తమ కుమార్తె వివాహానికి విచ్చేసి ఆశీర్వదించాలని వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వానపల్లి లక్ష్మి,ముత్యాలరావు దంపతులు ఆహ్వానించారు.





# ఏపీ అభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం

బే ఏరియాలో టెక్ దిగ్గజాలు, వ్యాపారవేత్తలతో

## విశాఖ ఎంపీ శ్రీభరత్ కీలక భేటీ

**బే ఏరియా (అమెరికా):** బే ఏరియాలోని తెలుగు ప్రముఖులు, భారతీయ వ్యాపారవేత్తలు, సాంకేతిక నిపుణులు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, వైద్యులు, కమ్యూనిటీ నాయకులతో విశాఖపట్నం ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ సమావేశమయ్యారు. ఏఐ, డీప్ టెక్నాలజీ యుగంలో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎన్ఆర్ఐలు ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధికి ఎలా తోడ్పడగలరో చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో ఇన్నోవేషన్, సంస్థల నిర్మాణం, గ్లోబల్ టాలెంట్‌ను భవిష్యత్‌కు సిద్ధమైన పాలనతో అనుసంధానం చేసే ఆంధ్రప్రదేశ్ సామర్థ్యంపై దృష్టి సారించినట్టు చెప్పారు. గ్లోబల్ ఇండియన్ డయాస్పోరా బలం పెట్టుబడులకు మాత్రమే కాకుండా మెంటర్‌షిప్, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ అనుభవం, అమలు సామర్థ్యంలోనూ ఉందని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశానికి దీర్ఘకాలికంగా ప్రభావం కలిగించే కార్యక్రమాలపై దృష్టి అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రఖ్యాత వ్యాపారవేత్తలు ప్రవీణ్ అక్కిరాజు (ఇన్‌సైట్ పార్ట్నర్స్), బీవీ జగదీష్ (కాజ్ వెంచర్స్), మురళి చిరాల (వెంచర్ డాక్), పద్మజ దాసరి (ఓపెన్ ఏఐ), భారత తాకులపల్లి (ఎస్పీఓసీ బయో), రవితేజ కన్నెగంటి (వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్), నాగశ్రీధర్ కటారు (ఘోస్ట్ సోషల్), రవి థాపర్ (అంబాసడర్, మాజీ దౌత్యవేత్త), అరుణ్ పెన్మత్స (స్టార్మ్ వెంచర్స్), అనురాగ్ నల్లపాటి (షామ్‌రాక్ ఏఐ) పాల్గొన్నారు.




## రేపు వర్జీనియాలో

# మ్యూజికల్, కామెడీ షో

**వర్జీనియా:** బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (GWTCS) ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఉత్తర వర్జీనియాలో ఒక వినూత్నమైన కార్యక్రమం జరగనుంది. అమెరికాలోనే మొట్టమొదటిసారిగా "టీమ్ అనంతం-USA టూర్" పేరుతో సంగీతం, సాహిత్యం, హాస్యం (MLC-Music, Literature, Comedy) కలబోసిన త్రివేణి సంగమం లాంటి వేడుక నిర్వహిస్తున్నారు.

ప్రముఖ సినీ గేయ రచయిత అనంతశ్రీరామ్ నేతృత్వంలో జరిగే ఈ MLC షోలో సాయి-పవన్ బ్యాండ్ అలరించనుంది. వయోలిన్ విద్వాంసురాలు కామాక్షి, డ్రమ్మర్ పవన్ బృందం సంగీత విభావరితోను, అనంత శ్రీరామ్ సాహిత్య మాయాజాలంతోను, అభి అండ్ టీమ్ కామెడీ షోతోను ప్రేక్షకులను అలరించనున్నారు.

తేదీ: మే 9, శనివారం

సమయం: సాయంత్రం 4 గంటల నుంచి

వేదిక: Droumavalla Farm, 14980 Limestone School Rd, Leesburg, VA.

జీడబ్ల్యూటీసీఎస్ ప్రెసిడెంట్ రవి సి.అడుసుమిల్లి, కార్యవర్గ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉగాది పండగ వాతావరణం ఉట్టిపడేలా సాగే ఈ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. టిక్కెట్లు, ఇతర వివరాల కోసం సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా సోషల్ మీడియా పేజీలు చూడొచ్చు.

## తెలుగు ప్రొఫెసర్‌కు

# అరుదైన గౌరవం

**న్యూమెక్సికో వర్సిటీలో మెకానికల్ విభాగాధిపతిగా హరీష్ చెరుకూరి**

**అల్బుకర్కీ (అమెరికా):** అమెరికా విద్యా రంగంలో తెలుగు వారు తమ ముద్ర వేస్తూనే ఉన్నారు. తాజాగా ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీ ఆఫ్ న్యూమెక్సికో (UNM) స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా తెలుగు సంతతికి చెందిన ప్రొఫెసర్ హరీష్ చెరుకూరి నియమితులయ్యారు. ఆయన ఈ ఏడాది జూలైలో బాధ్యతలు స్వీకరిస్తారు.



**జేఎన్టీయూహెచ్ టు న్యూమెక్సికో...**

విద్య: హరీష్ చెరుకూరి 1987లో హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందారు. ఆ తర్వాత అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేశారు.

బోధనా అనుభవం: ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా (UNC) షార్లెట్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. గతంలో అక్కడ విభాగాధిపతిగా (చైర్) కూడా సేవలందించారు.

పరిశోధనలు: హరీష్ రాసిన అనేక పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ముఖ్యంగా 'మెషిన్ లెర్నింగ్', 'అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్' రంగాల్లో ఆయనకు అపారమైన నైపుణ్యం ఉంది.

మార్గదర్శకం: ఇప్పటిదాకా సుమారు 50 మందికి పైగా ఎంఎస్, పీహెచ్‌డీ విద్యార్థులకు ఆయన గైడ్‌గా వ్యవహరించారు. వారు పరిశోధనలను పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

విలియం ఇ.బేకర్ ఎండోడ్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు

కేవలం విభాగాధిపతిగానే కాకుండా హరీష్ చెరుకూరి 'విలియం ఇ.బేకర్ ఎండోడ్ ప్రొఫెసర్' (William E.Baker Endowed Professor) అనే గౌరవప్రదమైన బాధ్యతను కూడా నిర్వహించనున్నారు. న్యూమెక్సికో వర్సిటీలో పరిశోధనలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని యూని వర్సిటీ వర్గాలు తెలిపాయి.

## 16న యూత్ రాపిడ్

# ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్

**కాలిఫోర్నియా:** దక్షిణ కాలిఫోర్నియా తెలుగు సంఘం (TASC) తన 55వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా 'చెస్ క్లబ్' సహకారంతో విద్యార్థుల కోసం "టాస్క్-2026 యూత్ రాపిడ్ ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్" నిర్వహిస్తోంది. చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి పెంపొందించే లక్ష్యంతో పోటీలు జరుపుతున్నారు.

తేదీ: మే 16 (శనివారం)

సమయం: ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

రిజిస్ట్రేషన్ గడువు: మే 15

విభాగాలు: కిండర్ గార్డెన్ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులను మొత్తం ఐదు విభాగాలుగా విభజించారు.

కిండర్ గార్డెన్

ప్రైమరీ స్కూల్ (గ్రేడ్ 1-3)

ఎలిమెంటరీ స్కూల్ (గ్రేడ్ 4-5)

మిడిల్ స్కూల్ (గ్రేడ్ 6-8)

హైస్కూల్ (గ్రేడ్ 9-12)




నిర్వాహక బృందం: 'టాస్క్' ప్రెసిడెంట్ కొండలరావు వాయినేని, ప్రెసిడెంట్ ఎలక్ట్ వేణురెడ్డి కట్కూరి, సెక్రటరీ శంకర్ సింగంశెట్టి, ట్రెజరర్ మహేష్ నూకల, ఇతర కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ వివరాలు: ప్రతి విభాగంలో మొదటి ముగ్గురు విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీలు అందజేస్తారు. ఆసక్తి గల విద్యార్థులు ఇమేజ్‌లోని క్యూఆర్ కోడ్ లేదా https://online.chessklub.com/tasc లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు వెంకట్ పెయ్యాల (310-427-0335), విష్ణు కాలవకురు (949-307-1150)లను సంప్రదించవచ్చు.




## 17న నార్త్ కరోలినాలో 'టాటా' మహిళా విభాగం ఆధ్వర్యంలో

# మాతృ దినోత్సవ వేడుకలు

**అమెరికా:** ట్రయాంగిల్ ఏరియా తెలుగు అసోసియేషన్ (TATA of NC) మహిళా విభాగం ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా 'లైవ్ కుకింగ్ కాంపిటీషన్' నిర్వహించనున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే పోటీలో పాల్గొనదలచిన వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. పరిమిత ఎంట్రీలు మాత్రమే ఉన్నందున ఆసక్తి గల వారు త్వరగా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

తేదీ: మే 17, ఆదివారం

సమయం: మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు

విశేషాలు: లంచ్, ఫన్ గేమ్స్, క్రియేటివ్ యాక్టివిటీస్, ఉత్తేజకరమైన బహుమతులు.

కాగా ఈ వేడుకలు కేవలం 'టాటా' సభ్యులకు మాత్రమే. సభ్యత్వం లేని వారు వెబ్‌సైట్ ద్వారా కొత్త మెంబర్‌షిప్ తీసుకోవచ్చు. మరిన్ని వివరాలకు టాటా మహిళా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ హేమ దాసరి (919-760-7435)ని సంప్రదించాలి. టాటా ప్రెసిడెంట్ వినోద్‌కుమార్ కట్రగుంట, కార్యవర్గ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# రేపు బెంగాల్లో కొలువు తీరనున్న కొత్త ప్రభుత్వం



## సీఎం అభ్యర్థిగా సువేందును ప్రకటించిన కేంద్ర హెూం అమిత్ షా

భాజపా శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్కతాలో అమిత్ సమక్షంలో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సమావేశం అనంతరం సుమేదును బెంగాల్ కొత్త ముఖ్యమంత్రి అభ్యర్థిగా అమిత్ షా ప్రకటించారు. రేపు బెంగాల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు తెలుస్తోంది. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్, ఇతర కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది.

### కౌన్సిలర్ స్థాయి నుంచి..

సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్ లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సీసీఆర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి గానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయిా (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయిా మున్సిపాలిటీ చైర్పర్సన్గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు.

### నందిగ్రామ్ ఉద్యమంతో..

సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్లో పది వేల ఎకరాలు సమీకరించి సెజ్ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు.

తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్ సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్–2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరపున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపుర్లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# సీఎంగా టీవీకే అధినేత విజయ్కు మార్గం సుగమం

### మేజిక్ ఫిగర్ను దాటిన సంఖ్యాబలం



తమిళనాట గత మూడురోజులుగా సాగుతున్న రాజకీయ అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడినట్లే కన్పిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోన్న టీవీకే అధినేత విజయ్, చిన్న పార్టీలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపారు. ఈ క్రమంలోనే టీవీకేకు మద్దతిచ్చేందుకు వామపక్షాలతో పాటు, వీసీకే సమ్మతించాయి. దీంతో మెజార్టీ మార్క్ను అందుకున్న విజయ్ శుక్రవారం మరోసారి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ను కలిసేందుకు సిద్ధమయ్యారు. సాయంత్రం లోక్భవన్కు వెళ్లి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరనున్నట్లు టీవీకే వర్గాలు వెల్లడించాయి. విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని సీపీఐ, సీపీఎం, వీసీకే పార్టీలు నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ విజయ్కు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. లెఫ్ట్, కాంగ్రెస్, వీసీకే మద్దతుతో టీవీకే బలం 118కి చేరనుంది. ఈ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 సీట్లు సాధించింది. అయితే, అందులో విజయ్ రెండు చోట్లా గెలవడంతో సంఖ్యాబలం 107గా మారింది. మద్దతిచ్చిన పార్టీలకు మంత్రి పదవులు ఇవ్వాలని విజయ్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్కు రెండు, సీపీఐ, సీపీఎం, వీసీకేకు ఒక్కో మంత్రిపదవి చొప్పున కేటాయించనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ను కలిసిన అనంతరం మిత్రపక్షాలతో విజయ్ భేటీ కానున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పార్టీల వారీగా సంఖ్యాబలం టీవీకే 107, కాంగ్రెస్ 5, సీపీఐ 2, సీపీఎం 2, వీసీకే 2 కలిసి 118కి చేరింది.

# కలకలం రేపుతున్న హంటా వైరస్

### ముప్పు లేదంటున్న వైరాలజీ డైరెక్టర్



క్రూజ్ నౌక ఎంవీ హిండియస్లో హంటా వైరస్ వ్యాప్తి కలవరపాటుకు గురిచేస్తోంది. ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం, వారికి ఈ వైరస్ సోకినట్లు వార్తలు రావడం మరింత ఆందోళనకు కారణమవుతోంది. ఈ పరిణామాలపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్ స్పందించారు. ఈ వైరస్ కేసులు అక్కడక్కడ కనిపిస్తున్నాయని, వైరస్తో భారత్కు తక్షణ ముప్పు ఏమీ లేదన్నారు. ప్రస్తుతానికి సామూహిక వ్యాప్తికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. "ఈ వైరస్ మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదు. ఆసియా, ఐరోపా దేశాల్లో వెలుగు చూసే ఈ వైరస్ మానవుల మధ్య సోకదు. అండెస్ వైరస్ వంటి కొన్ని దక్షిణ అమెరికా జాతుల్లో మాత్రమే ఇలా వ్యాప్తిచెందినట్లు రికార్డులున్నాయి" అని ఎన్ఐవీ డైరెక్టర్ వెల్లడించారు.

**ఆ ప్రాంతాలకు వెళ్లొద్దు**

ఇది కోవిడ్ తరహా వైరస్ కాదని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. తొలుత ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల్లో లక్షణాలు బయటపడతాయన్నారు. దేశంలో ఇటువంటి అనుమానిత వైరస్ కేసులను గుర్తించడానికి అవసరమైన ల్యాబ్లు ఉన్నాయన్నారు. నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ సరిగాలేని ప్రదేశాల్లో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రత పాటించాలని, ఎలుకలు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఎన్ఐవీ డైరెక్టర్ సూచించారు.

**మరిన్ని కేసులు..**

ఇది తీవ్ర పరిణామమే అయినప్పటికీ... దీని వల్ల ప్రజారోగ్య ముప్పు తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్ పేర్కొన్నారు. అయితే, వైరస్ పొదిగే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూహెచ్వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ, ఈ వైరస్ భిన్నంగా వ్యాప్తి చెందుతోందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

# బలవంతపు మత మార్పిళ్ల కేసు నిందితురాలు నిదా ఖాన్ అరెస్ట్

మహారాష్ట్రలోని నాసిక్లోని టీసీఎస్ కార్యాలయంలో లైంగిక వేధింపులు, బలవంతపు మాతమార్పిళ్ల ఆరోపణలు ఇటీవల పెను సంచలనం సృష్టించాయి. ఈ వ్యవహారంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు నిదా ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది. గత 25 రోజులుగా పరారీలో ఉన్న ఆమెను గురువారం రాత్రి చత్రపతి శంభాజీ నగర్లో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు కోసం నాసిక్ పోలీసులు సిట్ను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. టీసీఎస్ క్యాంపస్లో లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిళ్లకు సంబంధించి మొత్తం 9 కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు మేనేజర్ సహా 8 మందిని అరెస్టు చేసి విచారించారు. ఈ క్రమంలోనే కీలక విషయాలు బయటికొచ్చాయి. కంపెనీలో సీనియర్ ఉద్యోగి అయిన నిదా ఖాన్.. వాట్సప్ గ్రూప్లో ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడినట్లు తెలిసింది. ఇస్లాం సిద్ధాంతాలను అనుసరించాలని, ఆ మతానికి సంబంధించిన దుస్తులు ధరించాలని మహిళా ఉద్యోగులను ఆమె బలవంతపెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం నిదా ఖాన్ నాసిక్ కోర్టును ఆశ్రయించింది. అయితే, ఆమె పిటిషన్ ను న్యాయస్థానం తిరస్కరించింది. మరోవైపు, కేసు వెలుగులోకి వచ్చిన నాటి నుంచి నిదా ఖాన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆమె కోసం సిట్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే ఛత్రపతి శంబాజీనగర్లో ఆమె ఆచూకీని గుర్తించిన అధికారులు నిన్న రాత్రి అరెస్ట్ చేశారు.

# ఉగ్రదాడులకు పాకిస్థాన్ కుట్ర భగ్నం చేసిన భారత బలగాలు

దేశ రాజధాని ఢిల్లీ, హరియాణాల్లో భారీ ఉగ్రదాడులకు పాల్పడేందుకు పాకిస్థాన్కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నింది. తన లక్ష్యాల జాబితాలో దిల్లీ–సోనిపట్ హైవేపై పాపులర్ దాబా, హరియాణాలోని మిలిటరీ క్యాంప్, దిల్లీలోని ఓ ప్రముఖ ఆలయం ఉన్నట్లు తెలిసింది. షహజాద్ భట్ మాడ్యూల్తో సంబంధం ఉన్న ఆపరేటివ్ల ద్వారా ఈ దాడులు జరిపేందుకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ గ్యాంగ్లో 9 మంది అరెస్టయ్యారు. దిల్లీ పోలీసు విభాగంలోని స్పెషల్ సెల్ అధికారులు వీరిని విచారించగా.. ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో ఒకరు దిల్లీలోని ఒక ప్రముఖ ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారని, అక్కడి ఫొటోలను సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్కు చెందిన హ్యాండ్లర్లకు పంపినట్లు గుర్తించారు. ఆలయం వద్ద మోహరించిన సిబ్బంది లక్ష్యంగా కాల్పులు జరిపి, భయాందోళనలు సృష్టించాలని ప్రణాళిక రచించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.



## బద్ధమైన మౌంట్ డుకోనో

**అగ్నిపర్వత విస్ఫోటనంతో పలువురి మృతి**



ఇండోనేసియాలోని మలుకులో ఉన్న మౌంట్ డుకోనో అగ్నిపర్వతం శుక్రవారం బద్దలైంది. ఈ ఘటనలో 20మంది పర్వతారోహకులు గల్లంతైనట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్టు పేర్కొన్నారు. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందిన సమయంలో పలువురు విదేశీయులతో సహా 20మంది పర్వతారోహకులు పర్వతంపై ఉన్నారన్నారు. వారిలో ఏడుగురిని సురక్షితంగా కిందకు తీసుకువచ్చినట్టు వెల్లడించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. విస్ఫోటనం కొనసాగుతున్నందున.. మృతదేహాలను పర్వతంనుంచి ఇంకా వెలికితీయలేదన్నారు. అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. దీంతో సమీప గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌంట్ డుకోనో అగ్నిపర్వతం మార్చి 29నుంచి క్రియాశీలకంగా ఉండడంతో ఎప్పుడైనా బద్దలయ్యే అవకాశం ఉందని ఇప్పటికే తాము హెచ్చరికలు జారీ చేసినట్టు జాతీయ విపత్తు నివారణ సంస్థ వెల్లడించింది. దీనిపై లెవెల్ 2 హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. వాటిని లెక్క చేయకుండా కొందరు పర్వతారోహకులు పర్వతంపైకి వెళ్లినట్టు బీఎన్ పీబీ తెలిపింది.

## అవసరమైతే సైనిక చర్య

**దేశాన్ని కాపాడుకోవడానికి దేనికైనా సిద్ధమే**

తమ దేశంపై దాడులకు దిగుతున్న అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు వెయ్యి శాతం సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శాంతి చర్చలు జరుగుతున్న ప్రతిసారీ అమెరికా సైనిక చర్యకు దిగుతోందని విమర్శించారు. "ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది. ఇదేమైనా బెదిరించే వ్యూహమా..? లేదా ఇతరుల ఒత్తిడి వల్ల యుద్ధంలోకి చేరిన అమెరికా అధ్యక్షుడి పరిస్థితికి ఫలితమా..? కారణం ఏదైనా ఇరాన్ మాత్రం ఎవరికీ, ఎలాంటి ఒత్తిడికీ తలవంచదు" అని వెల్లడించారు. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యం, మిస్సైల్స్ నిల్వలు భారీస్థాయిలో తగ్గిపోయాయని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సీఐఏ ఇచ్చిన నివేదిక తప్పని అబ్బాస్ అన్నారు.

## పర్షియన్ గల్ఫ్‌లో

# కదలని వాణిజ్య నౌకలు


**-1500 చిక్కుకున్నట్టు అంచనా**



ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ వల్ల పెద్ద సంఖ్యలో వాణిజ్య నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయాయి. వీటిలో చాలావరకు నౌకలు, ట్యాంకర్లు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయి. దాదాపు 1,500 నౌకలు ఆగిపోయినట్టు యూఎన్ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ చీఫ్ వెల్లడించారు. వాటిలో 20,000 మంది నావికులు ఉన్నట్టు తెలిపారు. రెండు నెలలకుపైగా వారు అందులోనే చిక్కుకుపోయారన్నారు. పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు 30 నౌకలపై దాడులు జరగ్గా.. 10మంది సెయిలర్లు మరణించినట్లు పేర్కొన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే కొంతకాలం పాటు గల్ఫ్ దేశాలకు నౌకలను పంపకుండా ఉండాలని ఐఎంవో అధిపతి ప్రపంచ దేశాలకు సూచించారు. కాగా హర్మూజ్‌లో చిక్కుకుపోయిన నౌకలను సురక్షితంగా తరలించేందుకు చేపట్టిన నావికాదళ ఆపరేషన్‌ను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు సౌదీఅరేబియా ప్రభుత్వం నిరాకరించడంతోనే అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# పుతిన్ హత్యకు కుట్ర

**మరింత బలోపేతమైన భద్రత**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భద్రతా వలయం ఉంటుంది. దానిని దాటుకొని ఆయనపై హత్యాయత్నం జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని ప్రైవేటు నివాసం వద్ద పుతిన్‌పై ఉక్రెయిన్ హత్యాయత్నానికి పాల్పడినట్లు మాస్కో అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆయనను హతమార్చడానికి కుట్ర పన్నుతున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని తెలిపాయి. ఈ క్రమంలోనే రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ పుతిన్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయన బహిరంగ పర్యటనలను గణనియంగా తగ్గించుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి యుద్ధ ప్రయత్నాలను పర్యవేక్షిస్తూ పుతిన్ ఎక్కువ కాలం భూగర్భ బంకర్లలోనే ఉంటున్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఆయన ఉంటున్న ప్రదేశంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పరికరాలపై నిషేధం విధించినట్టు తెలిపాయి. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు ఎదుర్కోవడానికి ఎఫ్ఎస్ఓ ఏజెంట్లు భద్రతా తనిఖీలను విస్తరించారని, మాస్కో నది వెంబడి బలగాలను మోహరించారని పేర్కొన్నాయి. దేశంలోని పలువురు ఉన్నతాధికారుల రక్షణను కూడా పెంచినట్టు సమాచారం. కాగా రష్యా అధ్యక్షుడిని నేరుగా లక్ష్యంగా చేసుకొన్నట్టు వస్తున్న వార్తలను అమెరికా, ఉక్రెయిన్ ఇంటెలిజెన్సులు తోసిపుచ్చాయి. గతంలోనూ పుతిన్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి.

## మయన్మార్‌లో భారీ రూబీ లభ్యం



మయన్మార్‌లో భారీ కెంపు లభ్యమైంది. మండలే నగరంలోని మొగాక్ సమీపంలో 11వేల క్యారెట్ల (2.2 కేజీలు) బరువున్న కెంపును గుర్తించినట్టు ఆ దేశ అధికారులు వెల్లడించారు. ఇలా లభ్యమవడం అరుదైన విషయమని అభివర్ణించారు. మయన్మార్లోని మొగాక్ ప్రాంతానికి కెంపుల లోయ అని పేరు. ఇక్కడ 1990లో 496 క్యారెట్లు, 1996లో 21,450 క్యారెట్లు, 2022లో 2,789 క్యారెట్ల బరువున్న కెంపులు లభించాయి. 1996లో దొరికిన రూబీకంటే ప్రస్తుతం లభ్యమైన దాని విలువ ఎక్కువగా ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఆ విలువ ఎంత ఉండొచ్చనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు. 2015లో జరిగిన ఒక వేలంలో 25.59 క్యారెట్ల మయన్మార్ రూబీ 30.33 మిలియన్ల డాలర్లు (రూ.286 కోట్లు) పలకడం గమనార్హం.

# కొవిడ్‌కు హంటా భిన్నం

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: డబ్ల్యుహెచ్‌వో**

క్రూజ్ నౌక ఎంవీ హోండియస్‌లో 'హంటా వైరస్' వల్ల మరణాలు చోటుచేసుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తోంది. దీంతో ఇది కొవిడ్‌గా వ్యాపిస్తోందా.. మళ్లీ లాక్ డౌన్ పరిస్థితులు వస్తాయా? అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఇది కొవిడ్ కాదని, ఇన్ఫ్లుయెంజా కూడా కాదని డబ్ల్యూహెచ్ ఓ డైరెక్టర్ మరియా వాన్ కరోవ్ స్పష్టంచేశారు. ఇది చాలా భిన్నంగా వ్యాపిస్తుందన్నారు. ప్రస్తుతం ఆ నౌకలో వైరస్ లక్షణాలున్న ప్రయాణికులుగానీ, సిబ్బందిగానీ ఎవరూ లేరని మరియా పేర్కొన్నారు. ఆండిస్ వైరస్ ప్రధానంగా సన్నిహిత సంబంధాలు ఉన్నవారికి మాత్రమే వ్యాపించిందన్నారు. ఇది కరోనా వైరస్ కాదని.. చాలాకాలంగా ఉన్న ఓ విభిన్నమైన వైరస్ అని ఆమె తెలిపారు. ఒక నౌకలో పరిమిత ప్రదేశంలోనే దీన్ని గుర్తించామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2018-2019 సమయంలో అర్జెంటీనాలో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని



సంస్థలోని మరో డైరెక్టర్ అబ్ద్ రెహమాన్ మహమ్మద్ పేర్కొన్నారు. వైరస్ లక్షణాలున్న ఒక వ్యక్తి సామూహిక కార్యక్రమంలో పాల్గొనడంతో.. అక్కడ అది వ్యాపించిందన్నారు. ఇక, ఇది తీవ్రమైన ఘటనే అయినప్పటికీ.. ప్రజారోగ్యంపై దీని ప్రభావం తక్కువగానే ఉందని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రెయేసస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎనిమిది కేసులు వెలుగులోకి రాగా, వారిలో ముగ్గురు మరణించినట్టు తెలిపారు. దీనికి సంబంధించి కొత్త కేసులు నమోదయ్యే అవకాశం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. నమూనాలు తీసుకోకపోవడం, లక్షణాలు ఇతర ఇన్ఫెక్షన్లను పోలి ఉండటంతో.. మొదటి మరణం హంటా వైరస్ కారణంగా జరిగిందని గుర్తించలేదన్నారు.

**మాస్కులు లేకుండా.. కలిసి భోజం చేసి..**

ఎంవీ హోండియస్ క్రూయిజ్ నౌకలో తుర్కియేకు చెందిన ఒక ట్రావెల్ వ్లాగర్ రూహీ సెనెట్ ప్రయాణించారు. హంటా వైరస్ వ్యాప్తికి సంబంధించిన పలు విషయాలను ఆయన తన బ్లాగ్లో పంచుకున్నారు. ఏప్రిల్ 12న నౌకలో ప్రయాణిస్తున్నవారిలో ఒకరు మరణించారని కెప్టెన్ వెల్లడించినట్టు తెలిపారు. అయితే, అది సహజమరణంగా అందరూ భావించారన్నారు. ఈ క్రమంలో మిగిలిన ప్రయాణికులు ఎవరూ మాస్కులు ధరించకుండా, క్వారంటైన్ పాటించకుండా కలిసి భోజనం చేయడం, సామూహిక కార్యక్రమాలకు హాజరవడం చేశారన్నారు. దీంతో వైరస్ వ్యాపించిందన్నారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో తాను క్వారంటైన్‌లోకి వెళ్లిపోయానని, తన క్యాబిన్‌లో ఒంటరిగా భోజనం చేస్తూ ఉండిపోయానని వెల్లడించారు. కాగా.. ఏప్రిల్ 24న తాను క్రూజ్ నౌకనుంచి దిగిపోయినట్టు పేర్కొన్నారు.



# ఆ నిబంధనను సవరించాలి

*- సునీల్ గవాస్కర్*

టీ20 క్రికెట్ ఫార్మాట్ ఇటీవల కాలంలో పూర్తిగా మారి పోయింది. 20 ఓవర్లలోనే బ్యాటర్లు 250కి పైగా పరుగులు చేయగలుగుతున్నారు. బౌలర్లు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా బ్యాటర్లను ఆపడం కష్టతరమవుతుంది. ఇదే విషయంపై టీమిండి యా దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించాడు. టీ20 క్రికెట్ వచ్చాక ఆట పూర్తిగా బ్యాటర్ల వైపు మళ్లిందని ఆందోళన వ్యక్తం చేశాడు. బౌండరీలు చిన్నవిగా ఉండటం, ఫీల్డింగ్ పరిమితులు పెరగడం, పవర్‌ఫుల్ బ్యాట్లు రావడం వల్ల బౌలర్ల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ నిబంధనల్లో కీలక మార్పులు అవసరమని సూచించాడు. టీమిండియా దిగ్గజం, ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ సౌరవ్ గంగూలీకి ఈ విషయంపై కీలక విజ్ఞప్తి చేశాడు. 'బ్యాటర్‌కు ఇలాంటి షాట్ ఆడొద్దని చెప్పలేం కదా! బౌలర్లకు మాత్రం ఎందుకు అన్ని ఆంక్షలు? తదుపరి ఐసీసీ సమావేశంలో బౌలర్ల పరిస్థితిపై కూడా ఆలోచించండి. బౌన్సర్ వైడ్ నిబంధనను సవరించి పేసర్లకు కొంత వెసులుబాటు కల్పించాలి. బౌలర్ వేసిన బౌన్సర్ బ్యాటర్ తలకు కొద్దిగా ఎత్తుకు వెళ్లినా అది 'వైడ్'గా ప్రకటిస్తున్నారు. ఇది పేసర్‌ను ఒక చేతిని కట్టేసి బౌలింగ్ చేయమన్నట్లే ఉంటుంది. బౌలర్లకు కూడా కొంత స్వేచ్ఛ ఇవ్వాలి. బ్యాటర్ సాధారణ స్టాన్స్ కంటే ఒక అడుగు ఎత్తులో వెళ్లే బంతిని వైడ్‌గా పరిగణించకుండా ఉంటే పేసర్లకు కాస్త ఉపశమనం లభిస్తుంది' అని గంగూలీని కోరాడు.

# జట్టుతో కలిసిన ఎంఐ కెప్టెన్ పాండ్య

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టు అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. అయితే ఎంఐ కెప్టెన్ హార్దిక్ పాండ్య లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌కు గాయం కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేశాడు. అయితే మే 10న రాయ్‌పూర్ వేదికగా ఆర్సీబీ, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు కూడా హార్దిక్ అందుబాటులో ఉండబోడని ప్రచారం జరిగింది. కానీ బెంగళూరుతో జరిగే కీలక పోరుకు పాండ్య బరిలోకి దిగే అవకాశం ఉంది. రాయ్‌పూర్‌కు చేరుకుని పాండ్య జట్టుతో కలిశాడు. ఈ మేరకు ముంబై ఇండియన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ఎంఐ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పది మ్యాచ్‌లు ఆడి కేవలం మూడింట్లోనే గెలిచింది. 6 పాయింట్లతో పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. కెప్టెన్‌గా, ప్లేయర్‌గా విఫలమవుతూ వస్తోన్న హార్దిక్ పాండ్యపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తు తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎల్ఎస్‌జీతో జరిగిన మ్యాచ్‌లో వెన్ను నొప్పి కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఆ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేశాడు. రోహిత్ శర్మ దూకుడు నాక్‌తో వరుస ఓటముల తర్వాత ఎంఐ విజయం సాధించింది. దీంతో హార్దిక్‌ను తప్పించి సూర్యనే కెప్టెన్‌గా కొనసాగించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పాండ్య జట్టుకు దూరంగా ఉంటాడనే ప్రచారమూ జరిగింది. ఈ నేపథ్యంలో హార్దిక్ తిరిగి జట్టుతో కలవడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడినట్లు అయింది. ఇదిలా ఉంటే ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇప్పటి నుంచి ఆడే ప్రతి మ్యాచ్‌లోనూ గెలిచి తీరాలి. దాంతో పాటు ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడక తప్పదు.



# సోషల్ మీడియా వ్లాగింగ్ ఆపేయాలి

## అర్ష్‌దీప్ సింగ్‌ను కోరిన బీసీసీఐ



పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రతి మ్యాచ్ అనంతరం సరదాగా రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటాడు. అతడు చేసిన వ్లాగ్స్ తెగ వైరల్ అవుతుంటాయి. ఈ నేపథ్యంలో అర్ష్‌దీప్ సింగ్ సోషల్ మీడియా వ్లాగింగ్‌పై బీసీసీఐ రియాక్ట్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్ 2026 ముగిసే వరకు వ్లాగింగ్ ఆపేయాలని బీసీసీఐ అర్ష్‌దీప్‌ను కోరినట్లు సమా చారం. పంజాబ్ కింగ్స్ స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ 'వేపింగ్' చేశాడన్న వివాదం చెలరేగిన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పంజాబ్ కింగ్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ సింగ్ వ్లాగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో చాహ ల్ చేతులు అడ్డం పెట్టుకుని ఈ సిగరేట్ వేప్ చేస్తూ కనిపించాడు. దీంతో సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. అయితే ఈ ఘటనపై ఇప్పటివరకు చాహల్, ఫ్రాంఛైజీ గానీ అధికారికంగా స్పందించలేదు. అయితే చాహల్ వేపింగ్ చేస్తున్నట్లు ప్రాంక్ చేశా దన్న వార్తలూ వచ్చాయి. అయితే ఇదే తరహా ఘటన ఈ సీజన్‌లో తొలిసారి కాదు. ఇటీవలే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఈ సిగరేట్ తాగుతూ కెమెరాకు చిక్కాడు. దీంతో అతడిపై బీసీసీఐ చర్యలు తీసుకుని మ్యాచ్ ఫీజు లో 25 శాతం జరిమానా విధించింది. దీంతో ఈ టోర్నీ ముగిసే వరకు వ్లాగ్‌లు ఏమీ పోస్ట్ చేయొద్దని బీసీసీఐ.. అర్ష్‌దీప్ సింగ్‌కు సూచించినట్లు ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి.

# రికర్వ్ అమ్మాయిల సంచలనం

**వరల్డ్‌కప్‌లో ఒలింపిక్ చాంప్ కొరియాకు షాక్ - రేపు ఫైనల్లో చైనాతో అమీతుమీకి భారత్**



షాంఘై: పదిసార్లు ఒలింపిక్ చాంపియన్ కొరియాపై సంచలన విజయం సాధించిన భారత మహిళల రికర్వ్ జట్టు.. పసిడి పోరుకు దూసుకెళ్లింది. ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-2లో గురువారం జరిగిన సెమీస్‌లో అంకిత భకత్, కుంకుం అనిల్ మొహోద్, దీపికా కుమారితో కూడిన భారత్ 5-1తో కొరియా కు షాకిచ్చింది. ఆదివారం జరిగే ఫైనల్లో రెండో సీడ్ చైనాతో అమీతుమీ తేల్చుకోనుంది. కాగా, ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, యశ్‌దీప్ భోజ్‌లతో కూడిన భారత పురుషుల జట్టు రెండో రౌండ్‌లో బంగ్లాదేశ్ చేతిలో 2-6తో చిత్తయింది. కాగా, రికర్వ్ మిక్స్‌డ్ విభాగం రెండో రౌండ్‌లో ధీరజ్-అంకిత జోడీ 4-5తో బ్రెజిల్ జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ మిక్స్‌డ్ క్వార్టర్స్‌లో అదితి స్వామి-ప్రవీణ్ డియోతలే జంట 156-157తో అమెరి కా ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# హనీ ట్రాప్ ఉచ్చులో పడకండి..

## *బీసీసీఐ కీలక ఆదేశాలు*



ఐపీఎల్ 2026 సీజన్‌లో తీవ్రస్థాయిలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతుండటంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి సీరియస్ అయింది. ఆటగాళ్లు, అధికారులు హనీట్రాప్ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీచేసింది. ఆటగాళ్ల భద్రత, టోర్నీ సమగ్రత దృష్ట్యా అన్ని ఫ్రాంచైజీలకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు అన్ని జట్లకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సంతకంతో ఏడు పేజీల అధికారిక నోటీసు పంపినట్లు సమాచారం. 'ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో కొందరు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది, జట్టు అధికారులు కొన్ని దుష్ప్రవర్తనలు, నిబంధనలను ఉల్లంఘించినట్లు బీసీసీఐ దృష్టికి వచ్చింది. వీటిని పరిష్కరించకుండా వదిలేస్తే అవి ఈ టోర్నమెంట్‌కు, సంబంధిత ఫ్రాంచైజీకి, పాలక మండలి అయిన బీసీసీఐకి అపకీర్తిని తీసుకొస్తాయి' అని జట్లకు పంపిన నోటీసులో సైకియా పేర్కొన్నారు. కొందరు ఆటగాళ్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి హోటళ్లలో ఉండటం, ప్రయాణాలు చేయడం పట్ల బీసీసీఐ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లుగా ఉన్న వ్యక్తుల ద్వారా అంతర్గత సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉందని బోర్డు భావిస్తోంది. ఈ నేపథ్యంలో అన్ని జట్లకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఆటగాళ్లను కలిసే వారి వివరాలు, హోటల్‌లో వారి కదలికలన్నిటినీ రికార్డు చేయాలని సూచించింది. అవసరమైతే అకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఎవరైన నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇందులో షోకాజ్ నోటీసులు, భారీ జరిమానాలు, సస్పెన్షన్ లేదా డిస్‌క్వాలిఫికేషన్ వంటి చర్యలు ఉండొచ్చని బీసీసీఐ తెలిపింది. చట్టపరమైన ఉల్లంఘనలు ఉంటే పోలీసు కేసులు కూడా నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. కాగా, ఆటగాళ్లను బీసీసీఐ అప్రమత్తం చేయడం ఇది తొలిసారి కాదు. గతంలో కూడా భారత జట్టు విదేశీ పర్యటనల సమయంలో కుటుంబ సభ్యులు, భాగస్వాముల ప్రయాణాలపై పరిమితులు విధించిన సంగతి తెలిసిందే.

# 21 ఏళ్లకే వైభవ్ రిటైరవుతాడు!

**ఇంగ్లండ్ దిగ్గజం సంచలన వ్యాఖ్యలు**



టీమిండియా చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. క్రికెట్ దిగ్గజాలకు సైతం సాధ్యం కానీ పలు రికార్డులను ఈ యువ సంచలనం నమోదు చేశాడు. 15 ఏళ్ల వయసుకే దాదాపు అన్ని రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్ లీగ్‌లో వైభవ్‌ను ఆపడం అసాధ్యంగా కనిపిస్తుంది. త్వరలో వైభవ్‌ను టీమిండియాకు ఎంపిక చేయాలని సర్వత్రా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇంగ్లండ్ దిగ్గజం ఫిల్ టఫ్నెల్ వైభవ్‌పై ఓ సరదా కామెంట్ చేశాడు. 'స్టిక్ టు క్రికెట్' అనే పాడ్‌కాస్ట్‌లో టఫ్నెల్ మాట్లాడుతూ... వైభవ్ ప్రస్తు తం ఉన్న ఫామ్‌నే కొనసాగిస్తే 21 ఏళ్లకే బర్నౌట్ అవుతాడని అన్నాడు. ఆ వయసుకే కావాల్సినంత డబ్బు సంపాదించుకొని రిటైరవుతాడంటూ సరదా వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా వైభవ్ ఐపీఎల్ 2026 ప్రదర్శనలను కొనియాడాడు. 'స్టిక్ టూ క్రికెట్' షోలో టఫ్నెల్‌తో పాటు మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్, డేవిడ్ లాయిడ్ లాంటి ఇతర ఇంగ్లండ్ దిగ్గజాలు పాల్గొన్నారు. వారి ముందే వైభవ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. తరచూ భార క్రికెటర్లపై అక్కసు వెళ్లగక్కే మైఖేల్ వాన్ కూడా వైభవ్‌ను ప్రశం సించడం గమనార్హం. క్రిస్ గేల్ లాంటి విధ్వంసకర ఆటగాడు కెరీర్ మధ్యలో 30 బంతుల్లో సెంచరీ చేస్తే.. వైభవ్ 14 ఏళ్ల వయసులోనే 35 బంతుల్లో శతకం చేశాడంటూ వాన్ కొని యాడాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ ఇప్పటికే 37 సిక్సర్లు కొట్టి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నాడంటూ వాన్ ప్రశంసించాడు. వైభవ్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ సిక్సర్ల హిట్టర్ అంటూ మరో ఇంగ్లండ్ దిగ్గజం అలిస్టర్ కుక్ ఆకాశా నికెత్తాడు. మొత్తంగా మొట్టమొదటి సారి ఇంగ్లండ్ దిగ్గజాలంతా వైభవ్‌ను ముక్తకంఠంతో కొనియాడటం విశేషం.

# ఆ చేయి అతనిదేనా?

## నెట్టింట నటి అషురెడ్డి ఎంగేజ్‌మెంట్ పిక్స్



బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డి తన నిశ్చితార్థం ఫొటోలను షేర్ చేసి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. ఒక ఎన్నారైని పెళ్లి పేరుతో రూ.9.35 కోట్లు మోసం చేశారనే ఆరోపణలతో ఆమెపై కేసు నమోదైన తరుణంలో ఈ ఫొటోలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇది నిజమైన నిశ్చితార్థమా లేక ఏదైనా షూటింగ్ ప్రమోషనా అనేది ఆమె స్పష్టం చేయలేదు.

మెడలో పూల మాల వేసుకుని, వేలికి ఉన్న ఉంగరం చూసుకుంటోంది. అయితే ఎవరితో నిశ్చితార్థం జరిగిందనేది తెలియకుండా అతడి ఫేస్ రివీల్ చెయ్యకుండా ఫొటోలు షేర్ చేసింది. కెమెరా ఎమోజీ తప్ప మరే క్యాప్షన్ పెట్టలేదు. ఈ పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఆ 2.7 ఎకరాలు శ్రీదేవి కుటుంబానివే!

## 37ఏళ్ల నాటి వివాదానికి 'తెర'దించిన మద్రాసు హైకోర్టు



దివంగత అతిలోకసుందరి శ్రీదేవి కుటుంబానికి న్యాయస్థానంలో భారీ విజయం లభించింది. గత కొంతకాలంగా వేధిస్తున్న ఆస్తి వివాదానికి మద్రాస్ హైకోర్టు స్వస్తి పలికింది. చెన్నైలోని శ్రీదేవి ఆస్తులపై సాగుతున్న సుదీర్ఘ న్యాయపోరాటంలో బోనీకపూర్, ఆయన కుమార్తెలకు అనుకూలంగా తీర్పు వెలువడింది.

**వివాదం ఏమిటంటే:**

చెన్నైలోని ఈసీఆర్ రోడ్డులో శ్రీదేవి కుటుంబానికి 2.7 ఎకరాల భూమి ఉంది. అందులో తమకూ వాటా ఉందని పేర్కొంటూ నటరాజన్, శివగామి అనే వ్యక్తులు గతంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసును విచారించిన మద్రాస్ హైకోర్టు, పిటిషనర్ల వాదనలో ఎలాంటి బలం లేదని తేల్చి చెప్పింది.

**కోర్టు కీలక వ్యాఖ్యలు:**

గత 37 ఏళ్లుగా సదరు ఆస్తి శ్రీదేవి కుటుంబం స్వాధీనంలోనే ఉందని కోర్టు గుర్తించింది. ఇన్నేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు కోరడం చట్టరీత్యా సమర్థనీయం కాదని స్పష్టం చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా నిరాటంకంగా అనుభవిస్తున్న ఆస్తిపై ఇప్పుడు వివాదాలు సృష్టించడం సరికాదని అభిప్రాయపడింది.

**కుటుంబానికి ఊరట:**

ఈ తీర్పుతో బోనీకపూర్, జాన్వీకపూర్, ఖుషీకపూర్‌లకు పెద్ద ఊరట లభించింది. ఈ వివాదం కారణంగా వారు కొంతకాలంగా ఆందోళనలో వున్నారు. ఇప్పుడు హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేయడంతో ఆ 2.7 ఎకరాల భూమిపై శ్రీదేవి కుటుంబానికే పూర్తి హక్కులు ఉన్నాయని న్యాయపరంగా ఖరారైంది. జాన్వీకపూర్ ప్రస్తుతం టాలీవుడ్‌లో 'పెద్ది' వంటి భారీ చిత్రాలతో బిజీగా వుంది. ఈ తరుణంలో ఈ విజయం ఆమెకు, ఆమె కుటుంబానికి మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని శ్రీదేవి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 'పెద్ది' సెట్స్‌లో 'చిరు' సందడి



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వస్తున్న 'పెద్ది' మూవీ ఓవర్సీస్‌లో రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో బుకింగ్స్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే వి100ఖం వసూళ్లు సాధించి అత్యంత వేగంగా ఈ ఘనత అందుకున్న తెలుగు సినిమాగా నిలిచింది. మరోవైపు షూటింగ్ సెట్స్‌లో మెగాస్టార్ చిరంజీవి, సుకుమార్ సందడి చేసిన వీడియో వైరల్‌గా మారింది. జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్ స్పీడ్ పెంచిన మేకర్స్.. సెట్స్‌లో చిరంజీవి సందడి చేసిన వీడియోని పంచుకున్నారు. ఇటీవల కుస్తీకి సంబంధించిన సీన్స్ షూట్ చేస్తుండగా.. చిరు అక్కడికి వెళ్లారు. ఆయనతోపాటుగా డైరెక్టర్ సుకుమార్ కూడా ఉన్నారు.

"పెద్ది సెట్స్‌లో నా బాస్, నా గురువు... ఇది నా అత్యుత్తమ జ్ఞాపకాలలో ఒకటి. అవును.. నా పెద్ది స్ఫూర్తితో నేను కాస్త కండలు పెంచాను" అంటూ బుచ్చిబాబు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా షేర్ చేసుకున్న వీడియోలో బుచ్చిబాబుపై చిరు జోకులు పేల్చారు. రామ్‌చరణ్,




సుకుమార్, బుచ్చిబాబు కండలు చూపిస్తుండగా.. చిరు తన ఫోన్‌లో ఫొటో తీస్తూ కనిపించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

# గ్లోబల్ స్టేజ్‌పై తెలుగు హీరో

## దాదాసాహెబ్ ఫాల్కే జ్యూరీ అవార్డు అందుకున్న విక్రాంత్

'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రంతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో విక్రాంత్ అంతర్జాతీయ స్థాయిలో మెరిశాడు. తన నటనకు గాను ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్-2026లో 'సర్టిఫికెట్ ఆఫ్




ఎక్సలెన్స్-జ్యూరీ స్పెషల్ అవార్డు' అందుకున్నాడు. కెరీర్ ప్రారంభంలోనే ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల విక్రాంత్ హర్షం వ్యక్తం చేశాడు. ఈ గుర్తింపు తనలో మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు చేసేందుకు ఇది స్ఫూర్తినిస్తుందన్నారు.

మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించిన 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రానికి సంజీవ్‌రెడ్డి దర్శకత్వం వహించారు. గత ఏడాది నవంబర్‌లో విడుదలైన ఈ సినిమా థియేటర్లలోనే కాకుండా ఓటీటీ (డిస్నీ ప్లస్ హాట్‌స్టార్)లో కూడా సంచలనం సృష్టించింది. హాట్‌స్టార్‌లో వరుసగా ఆరు వారాల పాటు నెం.1 తెలుగు సినిమాగా ట్రెండ్ అయ్యి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విక్రాంత్... దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో 'మార్కండేయ' అనే మిస్టిక్ థ్రిల్లర్‌లో నటిస్తున్నాడు.

## ఫెమినా బ్యూటీ అవార్డ్స్‌లో

# తూనీగ తూనీగ..

సినీ పరిశ్రమలో ఒడిదుడుకులు సహజం. ముఖ్యంగా హీరోయిన్ల వ్యక్తిగత జీవితంలో వచ్చే వివాదాలు వారి కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంటాయి. అయితే వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని మళ్లీ గ్లామర్ ప్రపంచంలో తన సత్తా చాటుతోంది అందాల భామ రియా చక్రవర్తి. 2012లో వచ్చిన 'తూనీగ తూనీగ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ, ఆ తర్వాత బాలీవుడ్‌కు మకాం మార్చింది. అక్కడ 'మేరే డాడ్ కీ మారుతి' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే మధ్యలో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం తర్వాత తలెత్తిన వివాదాలతో ఆమె కెరీర్ కొంతకాలం స్తంభించిపోయింది. తాజాగా జరిగిన ఫెమినా బ్యూటీ అవార్డ్స్ వేడుకలో రియా తన అందచందాలతో అందరి దృష్టినీ ఆకర్షించింది.

ఈ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకలో రియా కేవలం అతిథిగా మాత్రమే కాకుండా జ్యూరీ మెంబర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించింది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ.. జ్యూరీ డ్యూటీని తాను ఎంతగానో ఎంజాయ్ చేశానని పేర్కొంది. ఈ సందర్భంగా ఆమె షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. 'ద లిటిల్ బ్లాక్ బౌ' బ్రాండ్‌కు చెందిన కస్టమ్ మేడ్ గౌను ధరించింది. షాంపేన్ కలర్ టోన్‌లో మెరిసిపోతున్న ఈ డ్రెస్... రియాకు ఒక వెస్ట్రన్ ప్రిన్సెస్ లుక్‌ను ఇచ్చింది. షోల్డర్ డ్రాప్ డిజైన్, మడతలతో కూడిన ప్లీటింగ్ స్టైల్ ఆమె గ్లామర్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లాయి. దీనికి తోడు ఆమె ఎంచుకున్న జ్యువెలరీ ఆమె లుక్‌కు మరింత రాజసాన్ని అద్దింది.

